విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily





సంపుటి : 4 | సంచిక :70 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | శనివారం 1 ఆగస్టు 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool




## పీవోకేలో పాకిస్థాన్ దమనకాండపై భారత్ సీరియస్

- అంతర్జాతీయ సమాజం దృష్టి సారించాలని పిలుపు
- పాకిస్థాన్‌ను జవాబుదారి చేయాలని భారత్ డిమాండ్- పీవోకేలో 40మంది పౌరులు మృతి చెందారన్న భారత్
- మరెంతోమంది గాయపడ్డారని భారత్ ఆందోళన


# నేడే చారిత్రాత్మక క్షణం

- వైభవంగా భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవం
- ఉత్తరాంధ్ర ముఖ చిత్రాన్ని మార్చే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవం
- తరలివచ్చిన లక్షలాది మంది జనం - 7వేల మంది పోలీసులు భద్రత
- ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి సుమారు 5 వేల బస్సుల్లో 3 లక్షల మంది సభకు తరలివస్తారని అధికారుల అంచనా



**అమరావతి**

ఉత్తరాంధ్ర ముఖచిత్రాన్ని మార్చే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. నేడు ప్రధాని మోదీ చేతుల మీదుగా కార్యక్రమం జరగనుంది. అంగరంగ వైభవంగా జరగనున్న ఈ వేడుకను వీక్షించేందుకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి దాదాపు 3 లక్షల మంది ప్రజలు హాజరుకానున్నట్లు తెలుస్తుంది. ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కలను సాకారం చేస్తూ భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. జీఎంఆర్ గ్రూప్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్మించిన ఈ గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్‌ను ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమ వివరాలు 2లో..



## 'సర్' ముసాయిదా ఓటరు జాబితా విడుదల

- ఆగస్టు 30 వరకు అభ్యంతరాల స్వీకరణ
- అక్టోబర్ 3న తుది జాబితా విడుదల
- జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలను స్వీకరిస్తామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ వెల్లడి

**అమరావతి**

రాష్ట్రంలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ అనంతరం ముసాయిదా ఓటరు జాబితాను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) వివేక్ యాదవ్ ఈ వివరాలను వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 4.16 కోట్ల మంది ఓటర్లలో 3.71 కోట్ల మంది ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించినట్లు తెలిపారు. దీంతో మొత్తం ఓటర్లలో 89.22 శాతం మంది ఈ ప్రక్రియలో పాల్గొన్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు వివరాలు 2లో..



## "కొంచెమైనా సిగ్గు మిగిలి ఉంటే- అమిత్ షాతో రాజీనామా చేయించండి"

- నీట్ లీకేజీ నిరసనకారులపై మోదీ సర్కార్‌వి కక్షసాధింపు చర్యలు
- మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆరోపణలు

## సరికొత్త శిఖరాలకు భారత్- యూకే వ్యూహాత్మక భాగస్వామ్యం

- ఇరు దేశాల ప్రధానుల ఫోన్ సంభాషణ
- బ్రిటన్ నూతన ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆండీ బర్న్‌హామ్‌తో ఫోన్‌లో మాట్లాడిన భారత ప్రధాని మోదీ
- ఇరు దేశాల మధ్య ఈ నెలలోనే అమల్లోకి వచ్చిన చారిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం
- వ్యాపారాలు, కార్మికులు, వినియోగదారులకు కొత్త అవకాశాలను సృష్టిస్తుంది





## ప్రభుత్వ వైఫల్యాలను, తప్పులను ఆధారాలతో తిప్పికొట్టండి



- ' అసభ్య పదజాలం, మార్ఫింగ్ కంటెంట్‌కు తావివ్వకూడదు
- ప్రభుత్వ వైఫల్యాలను, తప్పులను ఆధారాలతో తిప్పికొట్టండి
- గ్రామస్థాయి నుంచి సోషల్ మీడియాను విస్తృతంగా వాడుకోవాలి
- అక్రమ కేసులు, వేధింపులన్నీ 'డిజిటల్ డైరీ' లో నమోదు చేయాలి
- ప్రతి కార్యకర్త కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది.

**తాడేపల్లి**

ప్రభుత్వ వైఫల్యాలను, తప్పులను ఆధారాలతో తిప్పికొట్టాలని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు. ఇందుకోసం సోషల్ మీడియాను గ్రామస్థాయి నుంచి విస్తృతంగా వాడుకోవాలన్నారు. శుక్రవారం, జూలై 31వ తేదీ తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో సోషల్ మీడియా విభాగం సమావేశం నిర్వహించారు సజ్జల. దీనికి రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా, అసెంబ్లీ, నగర అధ్యక్షులు హాజరయ్యారు. వివరాలు 2లో..



## ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో తగ్గనున్న వర్షాలు

- దక్షిణాదిలో 125 ఏళ్లలో లేనంతగా పెరిగిన రాత్రి ఉష్ణోగ్రతలు!
- దేశంలో మలిదశ రుతుపవన వర్షాలు సాధారణం కంటే తక్కువే
- వాతావరణ శాఖ అంచనా
- "ఆగస్టు-సెప్టెంబర్ కాలంలో దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు

## ఉత్తరాంధ్ర టేకాఫ్‌కు సిద్ధంగా ఉంది

- మోదీజీ మీరాక కోసం ఎదురుచూస్తున్నాం'
- సోషల్ మీడియాలో సీఎం చంద్రబాబు
- భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ఉత్తరాంధ్ర సర్వం సిద్ధం
- ప్రధాని నరేంద్ర మోదీకి స్వాగతం పలుకుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియాలో ప్రత్యేక సందేశం



**అమరావతి**

రాష్ట్రాభివృద్ధి ప్రయాణంలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతం కాబోతోంది. భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైంది. దీన్ని ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో మోదీ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. "రేపు భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించనున్నాం. ఇది దేశ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో మరో కీలక మైలురాయి" అని తెలిపారు. ప్రధాని పోస్ట్‌ను సీఎం చంద్రబాబు షేర్ చేశారు. "ఉత్తరాంధ్ర టేకాఫ్‌కు సిద్ధంగా ఉంది. మోదీజీ మీ రాక కోసం ఎదురు చూస్తున్నాం" అని సీఎం పేర్కొన్నారు. భోగాపురం విమానాశ్రయం ప్రారంభంతో ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త ఊపిరి లభిస్తుందని పెట్టుబడులు, పర్యాటకం, ఉపాధి అవకాశాలు వివరాలు 2లో..




## పీఎం కిసాన్ పథకం మరో ఐదేళ్లు పొడిగింపు

- రూ.4.51లక్షల కోట్ల ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం
- పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకానికి రూ.3.15 లక్షల కోట్లు కేటాయింపు
- ఖేలో ఇండియా, జాతీయ క్రీడా ఫెడరేషన్ పథకానికి రూ.36,441 కోట్లు
- 'పీఎం కిసాన్' పథకం ద్వారా ఇప్పటివరకు 23 విడతల్లో మొత్తం 4.47 లక్షల కోట్లకు పైగా ఆర్థిక సహాయం

# సరికొత్త శిఖరాలకు భారత్- యూకే వ్యూహాత్మక భాగస్వామ్యం

భారత్, బ్రిటన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. బ్రిటన్ నూతన ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆండీ బర్న్‌హామ్‌తో భారత ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ఫోన్?లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య ఇటీవల అమల్లోకి వచ్చిన సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం ద్వారా లభించే వాణిజ్య, పెట్టుబడి అవకాశాలను సంపూర్ణంగా ఉపయోగించుకోవాలని ఇరువురు నేతలు నిశ్చయించారు. భారత్- యూకే సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు ఇరు దేశాల ప్రధానులు అంగీకరించారు. ఇందులో భాగంగా పలు కీలక రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత విస్తరించుకోవాలని నిర్ణయించారు ఇరు దేశాల మధ్య ఈ నెలలోనే అమల్లోకి వచ్చిన చారిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం వ్యాపారాలు, కార్మికులు, వినియోగదారులకు కొత్త అవకాశాలను సృష్టిస్తుందని బ్రిటన్ ప్రధాని బర్న్‌హామ్ అన్నారు. ఈ ఒప్పందం ద్వారా లభించే వాణిజ్య, పెట్టుబడి ప్రయోజనాలను ఉమ్మడి శ్రేయస్సు కోసం పూర్తిగా వాడుకుంటామని మోదీ స్పష్టం చేశారు. అహ్మదాబాద్ టూ మాంచెస్టర్ 'విజన్ 2035' యూకే ప్రభుత్వ అధికారిక ప్రకటన ప్రకారం, ఈ సంభాషణలో ఆండీ బర్న్‌హామ్ బ్రిటన్‌లోని భారతీయ సమాజం అందిస్తున్న సహకారాన్ని ప్రశంసించారు. ఈ క్రమంలో స్పందించిన ప్రధాని మోదీ, బర్న్‌హామ్ స్వస్థలమైన మాంచెస్టర్, గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరాల మధ్య ఉన్న చారిత్రక పోలికను గుర్తు చేశారు. అహ్మదాబాద్‌ను మాంచెస్టర్ ఆఫ్ ఇండియాగా అభివర్ణించారు.

'యూకే- ఇండియా విజన్ 2035' ఫ్రేమ్‌వర్క్ ద్వారా ద్వైపాక్షిక సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్తామని బ్రిటన్ ప్రధాని బర్న్‌హమ్ అన్నారు. 'యూకే- ఇండియా టెక్నాలజీ సెక్యూరిటీ ఇనిషియేటివ్'కు తన పూర్తి మద్దతు ఉంటుందని బ్రిటన్ ప్రధాని ప్రకటించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అత్యాధునిక సాంకేతికతలపై ఇరు దేశాలు కలిసి పనిచేయనున్నాయని అన్నారు. ఈ క్రమంలోనే పశ్చిమాసియాలో మారుతున్న పరిస్థితులపై ఇరు నేతలు చర్చించారు. అక్కడ ఉద్రిక్తతలను తగ్గించడానికి 'స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్' జలసంధిని తిరిగి ప్రారంభించడానికి కలిసికట్టుగా దౌత్యపరమైన కృషి చేయాలని అంగీకారానికి వచ్చారు.

**బ్రిటన్ ప్రధానికి మోదీ అభినందనలు**

మరోవైపు బ్రిటన్ నూతన ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన ఆండీ బర్న్‌హామ్‌కు ప్రధాని మోదీ మరోసారి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ క్రమంలోనే ఆయన పదవీకాలం విజయవంతం కావాలని మోదీ ఆకాంక్షించారు. ఈ మేరకు ప్రధానమంత్రి మోదీ ఎక్స్?లో పోస్ట్ చేశారు. బ్రిటన్ ప్రధానితో మాట్లాడటం చాలా ఆనందాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు.

# పీఎం కిసాన్ పథకం మరో ఐదేళ్లు పొడిగింపు

దేశ సమగ్ర అభివృద్ధి, సంక్షేమానికి ఉద్దేశించిన పలు కీలక ప్రతిపాదనలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. శుక్రవారం ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన దాదాపు రూ.4.51 లక్షల కోట్ల భారీ వ్యయంతో కూడిన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలకు కేంద్ర మంత్రిమండలి పచ్చజెండా ఊపింది. దేశంలోని రైతులకు నిరంతర ఆర్థిక భరోసా కల్పించే పీఎం-కిసాన్ పథకాన్ని 2030-31 ఆర్థిక సంవత్సరం వరకు మరో ఐదేళ్ల పాటు పొడిగించేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ.3,15,614 కోట్ల నిధులను కేటాయించినట్లు కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.

**రైతు కుటుంబాలకు ఆర్థిక సహాయం**

2019 ఫిబ్రవరి 24న ప్రారంభమైన ఈ కేంద్ర ప్రాయోజిత పథకం కింద అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి రూ.6000 ఆర్థిక సహాయం అందుతోంది. ఈ నిధులను నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లోకి డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ విధానంలో ప్రతి నాలుగు నెలలకొకసారి రూ.2000 చొప్పున మొత్తం జమ చేస్తున్నారు. 'పీఎం కిసాన్' పథకం ద్వారా ఇప్పటివరకు 23 విడతల్లో మొత్తం 4.47 లక్షల కోట్లకు పైగా ఆర్థిక సాయాన్ని అందించింది. ఈ పథకం అమలుపై నీతి ఆయోగ్ జరిపిన అధ్యయనంలో ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి. దాదాపు 92 శాతం మంది లబ్ధిదారులు ఈ నగదును నేరుగా వ్యవసాయ పెట్టుబడుల కోసమే వినియోగిస్తున్నారని, తద్వారా 85 శాతం



మంది రైతుల వ్యవసాయ ఆదాయం మెరుగుపడటమే కాకుండా అప్పుల కోసం ఇతరులపై ఆధారపడటం కూడా తగ్గిందని నివేదిక స్పష్టం చేసింది.

**ఇంధన రంగాన్ని ప్రోత్సహించేందుకు 'సూర్య సరోవర్ యోజన'**

పునరుత్పాదక ఇంధన రంగాన్ని మరింత ప్రోత్సహించేందుకు రూ.5,070 కోట్లతో 'ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజన'కు కేబినెట్ ఆమోదం తెలిపింది. జలాశయాలు, పారిశ్రామిక చెరువులపై సోలార్ ప్లాంట్ల నిర్మాణమే లక్ష్యంగా ఈ పథకాన్ని రూపొందించారు. ప్రస్తుతం ఉన్న 700 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ సామర్థ్యాన్ని 5,000 మెగావాట్లకు పెంచనున్నారు. 10,000 మెగావాట్ల సామర్థ్యంతో ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌లను అందుబాటులోకి తీసుకురానున్నారు. 2026-27 నుంచి 2030-31 వరకు ప్రాజెక్టులను అమలులోకి తీసుకురానుండగా, 2032-33 వరకు కేంద్రం ఆర్థిక సహకారం అందించనుంది. ప్రాజెక్టు సాధ్యాసాధ్యాల అధ్యయనానికి ఒక్కో ప్రాజెక్టుకు 50 లక్షల వరకు, అలాగే నిర్మాణ దశలో ప్రతి మెగావాట్‌కు కోటి చొప్పున కేంద్రం ఆర్థిక సహాయం చేయనుంది. ఈ పథకం ద్వారా ఏటా సుమారు కోటి టన్నుల కర్బన ఉద్గారాలు తగ్గనున్నాయి. దాదాపు 16,000 నుంచి 17,000 మందికి ప్రత్యక్ష ఉపాధి లభించడమే కాకుండా దేశీయ సోలార్, బ్యాటరీ తయారీ రంగానికి భారీ ఊతం లభించనుంది.

సముద్ర వనరుల పరిశోధన, వినియోగం దిశగా చేపడుతున్న రూ.84,084 కోట్ల విలువైన 'సముద్ర మంథన్' ప్రాజెక్టును కేంద్ర కేబినెట్ ఆమోదించింది. క్రీడారంగాన్ని ప్రోత్సహించడానికి ఖేలో ఇండియా, జాతీయ క్రీడా ఫెడరేషన్ పథకానికి రూ.36, 441 కోట్లు మంజూరు చేశారు. రవాణా మౌలిక సదుపాయాలను మెరుగుపరచేందుకు ట్విన్ ట్యూబ్ సొరంగాల నిర్మాణాలకు గాను రూ.9,779 కోట్లు కేటాయిస్తూ కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. కాగా, పీఎం కిసాన్? పథకం పొడిగింపు వల్ల వ్యవసాయంలో పెట్టుబడులు పెట్టే రైతులకు మేలు జరుగుతుందని ప్రభుత్వం అభిప్రాయపడింది. అలాగే, ఉత్పాదకత మెరుగుపడుతుందని, వ్యవసాయ సంబంధిత నష్టాలను తగ్గించడంలో, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ఇది సహాయపడుతుందని తెలిపింది. ఈ పథకం ద్వారా, అర్హులైన రైతు కుటుంబాలకు 'డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్' (ఐడీ) విధానం ద్వారా సకాలంలో నిధులు అందుతాయని పేర్కొంది.

# "కొంచెమైనా సిగ్గు మిగిలి ఉంటే- అమిత్ షాతో రాజీనామా చేయించండి"

నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో విద్యార్థులపై ఎఫ్ఐఆర్ నమోదు చేస్తూ, వారిని బలవంతంగా నిర్బంధిస్తూ, మోదీ సర్కార్ విద్యార్థులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. దీనికి కారణమైన కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేత రాజీనామా చేయించాలని ఆయన ప్రధాని మోదీని డిమాండ్ చేశారు. తమపై ఎలాంటి చర్యలు తీసుకోకూడదనే నిబంధనపైనే యువత తమ ఆందోళనను విరమించుకున్నారని, కానీ ఇప్పుడు మోదీ సర్కార్ తన మాట తప్పిందని ఖర్గే విమర్శించారు.

జులై 20న కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతృత్వంలో విద్యార్థులు, నిరసనకారులు సంసద్ ఛలో మార్చ్ చేశారు. అప్పుడు నిరసనకారులకు, పోలీసులకు మధ్య ఘర్షణ చెలరేగింది. దీంతో వారిని చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. బాష్పవాయువు ప్రయోగించారు. దీనితో ఇరువైపులా చాలా మందికి గాయాలయ్యాయి. దీనిని ఖర్గే ప్రస్తవిస్తూ, ఎక్స్ వేదికగా ప్రధాని మోదీపై విరుచుకుపడ్డారు. "నరేంద్ర మోదీ, 10 రోజుల క్రితం మీ ప్రభుత్వం లాఠీలు, బెత్తాలు, పెల్లెట్ గన్?లను ఉపయోగించి యువతపై విరుచుకుపడింది. ఇప్పుడు విద్యార్థులు తమ నిరసనలు విరమించుకున్నారు. అయినా మీరు వారిపై ఎఫ్?ఐఆర్?లు నమోదు చేస్తూ, బలవంతంగా నిర్బంధిస్తూ కక్షసాధింపు ధోరణితో వ్యవహరిస్తున్నారు. వాస్తవానికి తమపై ఎలాంటి చర్యలు తీసుకోరనే షరతుపైనే యువత ఉద్యమాన్ని విరమించారు. కానీ మీ ప్రభుత్వాలు ఇచ్చిన మాటను తప్పాయి. యువతకు చెందిన సోషల్ మీడియా ఖాతాలను బ్లాక్ చేస్తున్నారు. యువతుల వ్యక్తిగత వివరాలను ఇంటర్నెట్?లో లీక్ చేస్తూ వేధిస్తున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కనీసం పార్లమెంట్?లో అడుగు పెట్టలేదు. జవాబుదారీతనం లేకుండా ప్రవర్తిస్తున్నారు. ఇదంతా వారి అహంకారాన్ని సూచిస్తోంది. తప్పులను కప్పిపుచ్చుకోవడానికి, మీ ఇమేజ్?ను కాపాడుకోవడానికి చేసే ఇలాంటి తంత్రాలు ఇకపై సాగవు. యువత మీ నిజస్వరూపాన్ని చూశారు. కొంచెమైనా సిగ్గు మిగిలి ఉంటే, వెంటనే అమిత్? షా చేత



రాజీనామా చేయించండి."

**మోదీ రీల్స్ చేయడంలో బీజీగా ఉన్నారు!**

మరోవైపు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్? ప్రధాని మోదీపై తనదైన రీతిలో సెటైర్లు వేశారు. "ఓ వైపు ప్రధాని మోదీ రీల్స్ చేయడంలో బిజీగా ఉంటే, మరోవైపు పేపర్ లీక్ అయ్యింది" అని ఎద్దేవా చేశారు.

"ప్రధాని మోదీ రీల్స్-మేకింగ్ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడంలో నిరంతరం బిజీగా ఉన్నారు. మోదీ ప్రభుత్వం ఫాస్ట్? ట్రాక్ కోర్టులకు సంబంధించిన కండితుడుపు చట్టాన్ని పార్లమెంట్?లో ఆమోదించింది. ఈ తరుణంలోనే దేశంలో మరో పేపర్ లీక్ వార్త వెలుగులోకి వచ్చింది. ఈసారి మాజీ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్వరాష్ట్రమైన ఒడిశాలో ఈ ఘటన జరిగింది. జులై 27న ఒడిశా యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్?కి చెందిన పీజీ పరీక్ష జరుగుతుండగానే, దానికి సంబంధించిన ప్రశ్నాపత్రం వాట్సాప్?లో సర్క్యులేట్ అయినట్లు తేలింది. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ తన స్థిరమైన వైఖరిని స్పష్టం చేసింది. 2024లో అయినా లేదా ఇప్పుడు 2026లో అయినా కాంగ్రెస్ వాదన ఒక్కటే. కేవలం పేపర్ లీకేజీలకు కఠినమైన శిక్షలను చట్టబద్ధం చేయడం, కోర్టులను ఫాస్ట్? ట్రాక్? కోర్టులుగా ప్రకటించడం ఇక ఎంత మాత్రం సరిపోదు. మన విద్యావ్యవస్థలో పేరుకుపోయిన వ్యాపార ధోరణి, అవినీతిపై మనం మరింత విస్తృతమైన, నిజాయితీతో కూడిన చర్చ జరపాల్సిన అవసరం ఉంది. దేశంలో జరిగిన విద్యార్థి ఉద్యమం అసలు ఆశయం కూడా ఇదే. మోదీ ప్రభుత్వం ఈ ఆశయాన్ని కచ్చితంగా గౌరవించాలి" అని జైరాం రమేశ్ అన్నారు.

## పీవోకేలో పాకిస్థాన్ దమనకాండపై భారత్ సీరియస్

పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో పాక్ సాగిస్తున్న దారుణాలపై విదేశాంగ శాఖ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. పీవోకేలో జరుగుతున్న దారుణాలపై అంతర్జాతీయ సమాజం దృష్టి సారించి, పాకిస్థాన్‌ను జవాబుదారీ చేయాలని భారత్ డిమాండ్ చేసింది. పీవోకేలో శాంతియుతంగా జరుగుతున్న ఆందోళనలపై పాకిస్థాన్ ఉక్కుపాదం మోపుతోందని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఆరోపించారు. పాక్ సైన్యం అణిచివేత చర్యల కారణంగా పీవోకేలో ఇప్పటికే 40మందికిపైగా అమాయకులు ప్రాణాలు కోల్పోయారని, ఎంతోమంది తీవ్రంగా గాయపడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆందోళన చేస్తున్న పౌరులను పాక్ రక్షణ మంత్రి 'శత్రువులు'గా ముద్రవేయడం, అమాయక ప్రజలపై పాక్ యంత్రాంగానికి ఎంత చిన్నచూపు ఉందో బట్టబయలైందని రణధీర్ జైశ్వాల్ విమర్శించారు. పాకిస్థాన్ యంత్రాంగం ద్వారా శిక్షణ, నిధులు, ఆయుధాలు పొందిన ముజాహిద్దీన్లు ఇప్పుడు తమకే ఎదురుతిరుగుతున్నారని పాక్ ప్రధాని రాజకీయ వ్యవహారాల ప్రత్యేక సహాయకుడు అంగీకరించారని ఆయన చెప్పారు. "మీరు, మనమందరం చూసినట్లుగా పాకిస్థానీ ప్రభుత్వం పీఓకేలో శాంతియుత పౌరులపై క్రూరమైన బలప్రయోగాన్ని కొనసాగిస్తోంది. ఈ అణచివేత కారణంగా 40 మందికి పైగా అమాయక ప్రజలు మరణించారు. ఇంకా చాలా మంది తీవ్రంగా గాయపడ్డారు. నిరసన చేస్తున్న పౌరులను పాక్? రక్షణ మంత్రి శత్రువులుగా ముద్ర వేసినప్పుడు, పీఓకేలోని అమాయక ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న సంపూర్ణ ధిక్కారం బట్టబయలైంది." అని జైస్వాల్ అన్నారు.

పీఓకేలో నిర్వహిస్తున్న ఎన్నికలు పాకిస్థాన్ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించడాన్ని ప్రతిబింబిస్తున్నాయని వీజూూా ప్రతినిధి రణ్?ధీర్ జైస్వాల్? అన్నారు. అణచివేతను ఎదుర్కొంటున్న వారు ఈ హింసపై స్వతంత్ర అంతర్జాతీయ విచారణ కోరారని గుర్తు చేశారు. "అక్కడ నిర్వహించే ఎన్నికలు పాకిస్థాన్ ప్రభుత్వానికి అవమానకరమైన తిరస్కారంగా నిలుస్తున్నాయి. హింసాత్మక పాలనను ఎదుర్కొంటున్న ప్రజలు, అంతర్జాతీయ సంస్థలను విచారణ కోసం అభ్యర్థించారు. ఈ చట్టవిరుద్ధమైన హత్యలపై స్వతంత్ర దర్యాప్తు జరగాలి. పాకిస్థాన్ చర్యలను అంతర్జాతీయ సమాజం నిశితంగా పరిశీలించి, దాని దురాగతాలకు జవాబుదారీగా నిలబెట్టాలని మేము కోరాము." అని ఆయన అన్నారు.

పాకిస్థాన్ ప్రభుత్వం ప్రేరేపిత ఉగ్రవాదంపై అక్కడి ప్రధానమంత్రి రాజకీయ వ్యవహారాల ప్రత్యేక సహాయకుడు రాణా సనావుల్లా ఇటీవల చేసిన వ్యాఖ్యలపైనా రణ్?ధీర్? జైస్వాల్? స్పందించారు. భారత్‌ను దెబ్బతీసేందుకు పాక్ గతంలో ముజాహిదీన్లకు శిక్షణ ఇచ్చి, ఆయుధాలు సమకూర్చిందని జైస్వాల్ అన్నారు. వారే ఇప్పుడు తమ తుపాకులను సొంతం దేశంపై గురిపెట్టారని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆయుధాలు చేపట్టారని ఆయన పేర్కొన్నారు. హింస పేట్రేగిపోవడంతో అంతర్జాతీయ సంస్థలు స్వతంత్ర దర్యాప్తు చేయాలని అక్కడి ప్రజలే కోరుకుంటున్నారని చెప్పారు. "పాకిస్థాన్ ప్రభుత్వం శిక్షణ ఇచ్చి, నిధులు సమకూర్చి, ఆయుధాలు ఇచ్చి భారతదేశానికి పంపిన ముజాహిదీన్‌లే ఇప్పుడు తమ తుపాకులను దేశం వైపే తిప్పుకుని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా మారారు. ఈ విషయాన్ని పాక్? ప్రధానమంత్రి రాజకీయ వ్యవహారాల ప్రత్యేక సహాయకుడు బహిరంగంగానే అంగీకరించారు." అని వీజూూా ప్రతినిధి అన్నారు. అంతకుముందు జియో న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన సనావుల్లా, పీఓకేలోని నిరసనకారులు ఒకప్పుడు తాము ముజాహిదీన్‌లుగా శిక్షణ ఇచ్చిన వారేనని అన్నారు. వారిని పోరాడటానికి పంపామని, కానీ ఈ రోజు వారు మా మెడలకు చుట్టుకున్నారని అంగీకరించారు.

పాకిస్థాన్? ఆక్రమిత కశ్మీర్?లోని ప్రజలు విస్తృతమైన ఎన్నికల అవకతవకలపై ఫిర్యాదు చేస్తున్నారు. రిగ్గింగ్, రాజకీయ జోక్యం, ప్రజాస్వామ్య హక్కులను క్రమపద్ధతిలో అణచివేస్తున్నారని ఆరోపిస్తున్నారు. పాక్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్‌లో క్షీణిస్తున్న మానవ హక్కుల పరిస్థితిపై ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ సమాజం తక్షణమే జోక్యం చేసుకోవాలని యునైటెడ్ కాశ్మీర్ పీపుల్స్ నేషనల్ పార్టీ (ఖఖూచీూ) కూడా పిలుపునిచ్చింది. యూరోపియన్ యూనియన్, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్, కెనడా, జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ, స్విట్జర్లాండ్, స్వీడన్, నార్వే, రష్యా, చైనా, అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థలు, ప్రపంచ మీడియాకు ఖఖూచీూ విజ్ఞప్తి చేసింది. జీవన వ్యయాలు పెరగడం, పరిపాలనపరమైన సమస్యలు, మైనార్టీలపై రాజకీయ వివక్ష తదితర అంశాలకు నిరసనగా గత నెల నుంచి పీవోకేలో ఆందోళనలు మిన్నంటుతున్న సంగతి తెలిసిదే. ది జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ (జేఏఏసీ) దీనికి నాయకత్వం వహిస్తోంది.

## ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో తగ్గనున్న వర్షాలు



రైతులు పంటలు వేసే వేళ భారత వాతావరణ శాఖ (ఐఎండీ) శుక్రవారం తన నెలవారీ అంచనాలు వెల్లడించింది. మలిదశ రుతుపవన వర్షాలు సాధారణంగా కంటే తక్కువగా కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అంటే ఆగస్టు, సెప్టెంబర్? వరకు సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదువుతుందని అంచనా వేసింది. ఆగస్టు-సెప్టెంబర్ కాలంలో దేశవ్యాప్త వర్షపాతం దీర్ఘకాలిక సగటు (ఎల్పీఏ)లో 94 శాతం కంటే తక్కువగా ఉండే అవకాశం ఉంది. ఒక నిర్దిష్ట ప్రాంతంలో ఒక నెల లేదా సీజన్‌లో నమోదైన వర్షపాతాన్ని, సాధారణంగా 30 నుంచి 50 సంవత్సరాల సుదీర్ఘ కాలానికి సగటుగా లెక్కించడాన్ని ఎల్‌పీఏ అంటారు. 1971 నుంచి 2020 వరకు చారిత్రక డేటా ప్రకారం, ఆగస్టు-సెప్టెంబర్ కాలానికి దేశవ్యాప్త సగటు వర్షపాతం (ఎల్?పీఏ) 422.8 మి.మీ.గా ఉంది.

**ప్రాంతాలవారీగా ప్రభావం ఎలా ఉంటుందంటే?**

వాతావరణ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మృత్యుంజయ్ మహాపాత్ర మాట్లాడుతూ, "ఆగస్టు-సెప్టెంబర్ కాలంలో దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు అవుతుంది. అయితే దక్షిణ భారతదేశంలోని కొన్ని ప్రాంతాలు, మధ్య భారతదేశం, వాయువ్య భారతదేశంలోని ఉత్తర ప్రాంతాలు, తూర్పు, ఈశాన్య భారతదేశాల్లో మాత్రం సాధారణం నుంచి సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉంది" అని తెలిపారు.

అయితే, దేశవ్యాప్తంగా ఆగస్టు నెలలో కూడా వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉంటుందని ఐఎండీ అంచనా వేసింది. 1971-2020 గణాంకాల ప్రకారం, ఆగస్టు నెలలో దేశంలో వర్షపాతం ూూూ 254.9 మి.మీ.గా ఉంది. ప్రస్తుతం, జూన్, జులై నెలల మధ్య కాలానికి సంబంధించి 13 శాతం లోటు వర్షపాతం నమోదైంది. జూన్ నెలాఖరు నాటికి ఈ లోటు 35.4 శాతంగా ఉండేది. అయితే, జులైలో మంచి వర్షపాతం నమోదవ్వడం కారణంగా ఈ వర్షపాత లోటు తగ్గిందని డాక్టర్ మహాపాత్ర తెలిపారు. "జులై నెల సాధారణ సగటు వర్షపాతం 280.5 మి.మీ కాగా, ఈ ఏడాది దేశంలో 283.3 మి.మీ వర్షపాతం నమోదైంది. అయితే, దీనికి ప్రధానంగా రెండు కారణాలు ఉన్నాయి. బంగాళాఖాతంలో నాలుగు అల్పపీడన వ్యవస్థలు ఏర్పడ్డాయి. వాటిలో రెండు తీవ్రతరం చెంది వాయుగుండాలుగా మారాయి" అని ఆయన పేర్కొన్నారు. జులై మొదటి వారంలో గాలి, మేఘాల కదలికల వ్యవస్థ (వీజీూ) భారతదేశానికి అనుకూలమైన దశలో ఉండటం వల్ల దక్షిణ భారతం మీదుగా రుతుపవన మేఘాలు ఉత్తరం వైపు విస్తరించి భారీ వర్షాలు పడ్డాయి. అయితే జులై చివరి భాగంలో ఇది ప్రతికూలంగా మారింది. కాగా, భారత వాతావరణ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, గత ఐదేళ్లలో అత్యధిక సంఖ్యలో 'అత్యంత భారీ వర్షపాత' సంఘటనలు (204.5 మి.మీ కంటే ఎక్కువ వర్షపాతం) కూడా ఈ జులైలోనే నమోదయ్యాయి. ఇవి ప్రధానంగా ఒడిశా, గుజరాత్, మహారాష్ట్రల్లో కేంద్రీకృతమై ఉన్నాయని డాక్టర్ మహాపాత్ర పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా చూస్తే ఈ ఏడాది జులైలో సాధారణం కంటే కొంచెం ఎక్కువ వర్షపాతం నమోదైనప్పటికీ, దక్షిణ ద్వీపకల్ప ప్రాంతంలో మాత్రం 1901 తర్వాత లోటు వర్షపాతం నమోదైంది.

**ఆ రాష్ట్రాల్లో భారీ వర్షాలు**

ఇదిలా ఉండగా, కేరళ, అసోం, అరుణాచల్ ప్రదేశ్, ఇతర ఈశాన్య రాష్ట్రాలతో సహా దేశంలోని పలు ప్రాంతాలకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రానున్న రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఉరుములతో కూడిన వర్షాలు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని హెచ్చరించింది. రుతుపవన కాలంలో పలు రాష్ట్రాలు వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదాలతో సతమతమవుతున్న తరుణంలో ఈ తాజా హెచ్చరికలు వెలువడ్డాయి.

# ముగిసిన వెంకన్న పవిత్ర ఉత్సవాలు







**అనకాపల్లి, పెన్ సత్తా, జులై 31:** దేవుని గుమ్మం వేంచేసిన అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు పవిత్రోత్సవములు జరుగుచున్నవి. ఈ దేవాలయం సుమారు 400 సంవత్సరాల చరిత్ర కలిగినది. 1870 సంవత్సరం లో ధ్వజస్తంభ పున ప్రతిష్ట జరిగినది. ధ్వజస్తంభ పునప్రతిష్ట అయ్యి 100 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా వజ్జల నరసింహాచార్యులు ఆధ్వర్యంలో 1970 లో ఈ పవిత్రోత్సవాలు ప్రారంభించబడ్డాయి. ఆనాటి నుండి ప్రతి సంవత్సరం సప్త ఆనిహిక పవిత్రోత్సవం పాంచరాత్ర ఆగమోక్తముగా జరుగుచున్నవి. ఈ సంవత్సరం కూడా ఈ నెల 25 వ తేదీ శనివారం నుండి 31 శుక్రవారం వరకు ఏడు రోజులపాటు పవిత్రోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు పులఖండం గిరిబాబు, పులఖండం విజయ్ బాబు ఆధ్వర్యంలో ఏడో రోజు న శుక్రవారం ఉదయం సుప్రభాత సేవ, నిత్య హోమం, చూర్ణోత్సవం, అష్టదిక్పాలక బలిహరణ, వసంతోత్సవం ఉత్సవ మూర్తులకు అభిషేకం, చక్రస్నానం, పూర్ణాహుతి హోమం, స్వామివారికి (1001) ఏకోత్తర సహస్ర కళాశాలతో, 108 అష్టోత్తర కలసాలతో అభిషేకం, దేవాలయ శిఖరమునకు కుంభాభిషేకం జరిపారు. సాయంత్రం ధ్వజ అవరోహణ, లక్ష తులసి, లక్ష కుంకుమార్చ ఉత్సవాంత కళ్యాణముతో పవిత్ర ఉత్సవాలు ఘనంగా ముగిసాయి.

ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, ఈవో కే చంద్ర తేజ, పులఖండం ప్రసాద్ బాబు, పులఖండం రాజేష్, ధర్మకర్తలు గుండా సాయి, గోలి మురళి, సిహెచ్ నూకరాజు, కింతాడ బాల, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన

జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్



**ధర్మవరం,జూలై 31 (పెన్ సత్తా)**ధర్మవరం మార్కెట్ యార్డులోని ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ తనిఖీ చేశారు.ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఈ నెలవారీ తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈవీఎంల భద్రత విషయంలో రాజీ పడకూడదని,24/7 పటిష్టమైన నిఘా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.గోడౌన్ వద్ద భద్రతా చర్యలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం,రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగిన పలు సందేహాలను ఆయన నివృత్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీఓ రాంభూపాల్ రెడ్డి,ధర్మవరం తహసీల్దార్ దేవరాజు, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పెన్షన్ దారుల ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ చేస్తాం

మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య



**ధర్మవరం,జూలై 31 (పెన్ సత్తా)**పట్టణములోని 40 వార్డులలో ఉన్న పెన్షన్ల దార్ల ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ చేస్తామని మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పట్టణములో 17,682 మంది పెన్షన్దారులకు 7 కోట్ల 78 లక్షల 23 వేల 500 రూపాయలను పంపిణీ చేస్తామన్నారు.ఆగస్టు 1వ తేదీ సాయంత్రం లోపు పూర్తిచేసేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.ఒకవేళ అనానుకూలంగా పింఛన్ తీసుకొని పెన్షన్ దారులకు ఆగస్టు మూడవ తేదీ లోపల పంపిణీ చేస్తామని తెలిపారు. పెన్షన్ దారులు సిబ్బందికి ఎటువంటి డబ్బు ఇవ్వరాదని వారు స్పష్టం చేశారు. కావున సకాలంలో పెన్షన్స్ తీసుకోవాలని తెలిపారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) -- 2026



ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ

ఆర్డీవో రామ భూపాల్ రెడ్డి

**ధర్మవరం,జూలై 31 (పెన్ సత్తా)**ప్రభుత్వ,కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) 2026 ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రకటించడం జరిగిందని ఆర్డిఓ రామ భూపాల్ రెడ్డి తెలిపారు.అనంతరం మాట్లాడుతూ,

ధర్మవరం అసెంబ్లీ నియోజక వర్గంలో జులై 1వ తేదీ అర్హత తేదీగా చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ 2026 ప్రక్రియలో భాగంగా రూపొందించిన ముసాయిదా ఓటర్ల జాబితాలు జులై 31వ తేదీన ప్రచురించడం జరిగిందని తెలిపారు.,

ముసాయిదా ఓటర్ల జాబితాలను సంబంధిత పోలింగ్ కేంద్రాలు,ఎన్నికల నమోదు అధికారి (జు=ూ),సహాయ ఎన్నికల నమోదు అధికారులు, కార్యాలయాలలో , ఇతర నిర్దేశిత ప్రదేశాలలో ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉంచడం జరిగింది అని తెలిపారు. అలాగే,ప్రజల సౌకర్యార్థం ముసాయిదా ఓటర్ల జాబితాలు అధికారిక ఎన్నికల పోర్టల్‌లో కూడా అందుబాటులో ఉంచబడతాయి అని తెలిపారు మే 25వ తేదీ నాటికి ఓటర్లు జులై 31వ తేదీ నాటికి ఓటర్లు తొలగించబడిన ఓటర్లు,అర్హత కలిగిన ప్రతి పౌరుడు ముసాయిదా ఓటర్ల జాబితాలో తమ పేరు, చిరునామా,ఇతర ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని వారు తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ తమ పేరు ముసాయిదా ఓటర్ల జాబితాలో లేకపోయినట్లయితే లేదా ఓటరు వివరాలలో ఏవైనా తప్పులు/లోపాలు ఉన్నట్లయితే, ఎస్ ఐ ఆర్--2026 షెడ్యూల్‌లో నిర్దేశించిన గడువులో సంబంధిత బి ఎల్ వో లు,ఏ ఈ ఆర్ వో లకు క్లెయిమ్‌లు అభ్యంతరాలను సమర్పించవచ్చు అని తెలిపారు.

ప్రజలు క్రింది అంశాలకు సంబంధించి దరఖాస్తులు సమర్పించవచ్చు అని తెలిపారు.క్లెయిమ్‌లు అభ్యంతరాల దాఖలుకు సంబంధించి ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలను అందించడంతో పాటు, సవరణ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేలా సంబంధిత బి ఎల్ ఓ లకు,ఏ ఈ ఆర్ వో లకు తగిన సూచనలు జారీ చేయబడినవి తెలిపారు.అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు, బూత్ లెవల్ ఏజెంట్లు,ప్రజలు ఈ సవరణ ప్రక్రియలో చురుకుగా పాల్గొని, అర్హులైన ఓటర్ల పేర్ల చేర్పు లేదా ఓటర్ల జాబితాలో ఉన్న లోపాలు/తప్పులను సంబంధిత ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ముసాయిదా ఓటర్ల జాబితాలో తమ పేరు ఓటరు వివరాలను పరిశీలించుకుని,తమ వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని వారి స్పష్టం చేశారు.

## 11 రోజుల దస్తావేజు లేఖరుల పెన్‌డౌన్ ఉద్యమం ముగింపు

- ధర్మవరంలో పెన్‌డౌన్ విరమించిన దస్తావేజు లేఖరులు
- జీవో నెం.396 రద్దు చేయాలని మరోసారి డిమాండ్
- (ఆర్ యస్ కె) విధానాన్ని అమలు చేయొద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి
- దస్తావేజు లేఖరుల ఉద్యమానికి వైఎస్సార్‌సీపీ నాయకుల సంఘీభావం
- డిమాండ్లు నెరవేరకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరిక
- ఆగస్టు 1 నుంచి యథావిధిగా విధుల్లోకి దస్తావేజు లేఖరులు
- దస్తావేజు లేఖరుల ఉపాధి కాపాడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి
- జీవో 396పై ప్రభుత్వం పునరాలోచన చేయాలని దస్తావేజు లేఖరుల డిమాండ్



**ధర్మవరం,జూలై 31 (పెన్ సత్తా)** రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 396ను వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా దస్తావేజు లేఖరులు జూలై 20 నుంచి 31వ తేదీ వరకు చేపట్టిన పెన్‌డౌన్ నిరసన కార్యక్రమం శుక్రవారం ముగిసింది.11 రోజులపాటు కొనసాగిన ఈ పెన్ డౌన్ దీక్షను చివరి రోజు అధికారికంగా విరమించారు.

ఈ సందర్భంగా దస్తావేజు లేఖరుల సంఘం నాయకులు మాట్లాడుతూ,తమ నిరసనకు స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు సంఘీభావం తెలిపారు.

జీవో నెం.396ను వెంటనే రద్దు చేయాలని,ఆర్ఎస్‌కే (ఆర్ యస్ కె) విధానాన్ని అమలు చేయకుండా దస్తావేజు లేఖరుల జీవనోపాధిని కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తమ డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మరింత విస్తృతంగా మద్దతు అందిస్తామని తెలిపారు.

ఆగస్టు 1వ తేదీ నుంచి దస్తావేజు లేఖరులు యథావిధిగా తమ విధులను నిర్వహించనున్నట్లు సంఘం నాయకులు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖరుల సంఘం అధ్యక్షుడు జావేద్,ఉపాధ్యక్షుడు భాస్కర్,కార్యదర్శి మహేంద్ర,సంయుక్త కార్యదర్శి నాగార్జున, కోశాధికారి మల్లికార్జున, దస్తావేజు లేఖరులు, వారి సహాయకులు, డీటీపీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యార్థులకు బిగ్ హెల్ప్ సంస్థ ప్రోత్సాహకం





**నక్కపల్లి, పెన్ సత్తా, జులై 31:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉద్దండపురం లో శుక్రవారం బిగ్ హెల్ప్ సంస్థ ఫౌండేషన్ డే సందర్భంగా 2025- 26 విద్యా సంవత్సరంలో పరీక్షలలో మొదటి ,రెండవ స్థానాలు సాధించిన విద్యార్థులకు బిగ్ హెల్ప్ సంస్థ వారు నగదు ప్రోత్సాహకం అందించారు. ఈ నగదును నక్కపల్లి మండల విద్యాశాఖ అధికారి-1 కె.నరేష్, ఉద్దండపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ-2 ఆర్ .నాగన్నదొర చేతుల మీదుగా ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్దండపురం బిగ్ హెల్ప్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం .నీలకంఠ కుమార్ ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ,విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. బిగ్ హెల్ప్ సంస్థ సేవలను కొనియాడారు. మండల విద్యాశాఖ అధికారులు ఇరువురు ఈ విద్యార్థులను అభినందించారు. బాగా చదువుతూ పాఠశాలకు, వారి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు.

## సమాజంలో గురువుల స్థానం ప్రత్యేకమైనది






**నక్కపల్లి, పెన్ సత్తా జూలై 31:**సమాజంలో ఉపాధ్యాయులు (గురువులకు )ఉన్న స్థానం ప్రత్యేకమైనదని వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ, పాయకరావుపేట నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ లు అన్నారు. శుక్రవారం మండలంలో పెదబోదుగల్లం హైస్కూల్లో సాంఘికశాస్త్ర ఉపాధ్యాయురాలు ఎ.వి.ఎల్.ఎన్.ఎన్. కుమారి, పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గా హాజరయ్యారు. హెచ్.ఎమ్.ఎస్.జయశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన అభినంధన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 40 సంవత్సరాలు సుదీర్ఘ, విశిష్ట సేవలను అందించి ఎందరో విద్యార్థుల జీవితాలకు బంగారు బాటలు వేసిన ఆమె సేవలను కోనియాడారు. అంకితభావం, నిస్వార్ధసేవ, నిజాయితీకి మారుపేరుగా ఆమె నిలిచారని అన్నారు..అనంతరం పాఠశాల తరపున ఉపాధ్యాయురాలు కుమారి ని వేదమంత్రోచ్చారణల నడుమ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మున్నీషాబేగం, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు గొర్ల గోవిందరావు, రజాక్, శ్రీపాద సత్యదేవశర్మ, ప్రణవ్ రామ్ వివిధ ఉపాధ్యాయసంఘ అధ్యక్షులు ఏడిద కృష్ణ, టి.వి.రమణ, లతోపాటు గ్రామపెద్దలు మదీనా, విశ్రాంత ఉపాధ్యాయులు బి.లక్ష్మణరావు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన దస్తావేజు లేఖర్ల సమ్మె

- పెన్ డౌన్ చేసి వినూత్న నిరసన
- నేటి నుండి విధులకు హాజరు



**నక్కపల్లి, పెన్ సత్తా జులై 31:** రిజిస్ట్రేషన్ కార్యాలయాలను ప్రైవేటీకరణ చేస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 396 ను రద్దు చేయాలంటూ దస్తావేజ్ లేకర్ల పెన్ డౌన్ నిరసన కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది.నక్కపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయ పరిధిలోని దస్తావేజు లేఖర్లు తమ వృత్తిని కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు.దస్తావేజు లేఖరులు జీవో నెంబర్ 396 రద్దు చేయాలని తమ వృత్తికి భద్రత కల్పించాలని పెన్ డౌన్ చేసి వినూత్నంగా నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా వారంతా మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఇదే వృత్తి మీద జీవిస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నామని ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిపిపి విధానం వల్ల తమ భవిష్యత్తు ప్రశ్నార్ధకం గా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో దస్తావేజులేఖరుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దాతారం మురళీకృష్ణ , ఉపాధ్యక్షుడు ఎన్ వి రమణ, ట్రెజరర్ లోవరత్నం, సాయి తేజ, కూరపాటి సూర్యనారాయణ, నూకరాజు, గోవిందు, చిరంజీవి, బొంతు రాజు, లక్ష్మి, ధారబాబు, రమేష్, నవీన్, లోకేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## యువతలో పారిశ్రామిక చైతన్యం పెంపొందించాలి

ప్రశాంతి పాలిటెక్నిక్‌లో అవగాహన సదస్సు





**అచ్యుతాపురం, పెన్ సత్తా, జులై 31::** యువత తమ వినూత్న ఆలోచనలను పరిశ్రమల రూపంలో ఆచరణలోకి తీసుకొస్తే ఉపాధితో పాటు మరెందరికో ఉద్యోగ అవకాశాలు కల్పించే స్థాయికి ఎదగవచ్చని అనకాపల్లి జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ప్రసాద్ పేర్కొన్నారు. అచ్యుతాపురం ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొమా ఫైనల్ ఇయర్ విద్యార్థుల కోసం శుక్రవారం నిర్వహించిన పారిశ్రామిక అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.
రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం పలు ప్రోత్సాహక పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. స్వయం ఉపాధి ప్రారంభించాలనుకునే యువతకు రుణాలు, సబ్సిడీలు, శిక్షణ, సాంకేతిక సహాయం వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. సరైన ప్రణాళిక, నైపుణ్యం, పట్టుదలతో యువత విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదిగే అవకాశాలు నిండుగా ఉన్నాయని చెప్పారు.
పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవడంతో పాటు ఆధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కొత్త ఆవిష్కరణలు, వినూత్న ఆలోచనలతో ముందుకు సాగితే భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ప్రశాంతి విద్యాసంస్థల చైర్మన్ ధర్మిరెడ్డి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగాలకే పరిమితం కాకుండా స్వయం ఉపాధి దిశగా ఆలోచించేలా కళాశాల ప్రత్యేక మార్గదర్శకత్వం అందిస్తోందన్నారు.

## విశాఖ విమానాశ్రయాన్ని కొనసాగించాలి.

ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు గౌరవ అధ్యక్షులు గని శెట్టి .



**పరవాడ( పెన్ సత్తా, జులై 31:**విశాఖపట్నం ఆర్థిక రాజధాని పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన ప్రాంతంలో విశాఖపట్నం విమానాశ్రయాన్ని కొనసాగించాలని డొమెస్టిక్ ఎయిర్పోర్టుగా కొనసాగించాలని ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం పరవాడలో ఆయన మాట్లాడుతూ కూటమి నాయకులు విశాఖ విమానాశ్రయం మూసి వేయకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విశాఖ విమానాశ్రయాన్ని మూసి వేయవద్దని ప్రజల సౌకర్యార్థం ప్రయాణికుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కొనసాగించాలని డిమాండ్ చేశారు. 60 సంవత్సరాల చరిత్ర ఉన్న విమానాశ్రయాన్ని మూసి వేయడం దుర్మార్గం అన్నారు. సంవత్సరానికి 30 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారని అన్నారు. వేలాదిమంది కార్మికులు పారిశ్రామికవేత్తలు ఈ ఎయిర్పోర్ట్ ఎంతో ఉపయోగపడుతుందని విశాఖ నగర అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. విశాఖ అనకాపల్లి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని అన్నారు. అన్ని పార్టీల నాయకులు విశాఖపట్నం విమానాశ్రయాన్ని కొనసాగించడానికి ప్రయత్నాలు చేయాలని గని శెట్టి డిమాండ్ చేశారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులో ఉన్నప్పటికీ విశాఖపట్నం విమానాశ్రయాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. డబల్ ఇంజన్ సర్కార్ ఉన్న సౌకర్యాల్ని తీసివేయడం అన్యాయమన్నారు. ఒక ప్రైవేట్ సంస్థకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అడుగులకు అడుగులు ఎత్తడం చూస్తుంటే కార్పొరేట్ సేవలో ఎంతగా తరిస్తుందో అర్థం అవుతుంది అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తన విధానాన్ని మార్చుకొని విశాఖపట్నం విమానాశ్రయాన్ని కొనసాగించాలని గని శెట్టి డిమాండ్ చేశారు.

# గునిపూడిలో పేదలు భూములు స్టీల్ ప్లాంట్ టౌన్ షిప్ కు ఇచ్చేది లేదు.



**నక్కపల్లి, పెన్ సత్తా, జులై 31:**నక్కపల్లి మండలం, గునిపూడి గ్రామంలో సర్వే నెంబర్ 24/10 లక్ష్మీ దేవి కొండ పై సాగు చేసుకుంటున్న పేదలు భూములు ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ టౌన్ షిప్ కు ఇచ్చేది లేదని గునుపూడి రైతులు అన్నారు. శుక్రవారం గ్రామంలో జరిగిన సాగు దార్లు నిర్వహించుకున్న గ్రామ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి, రైతు నాయకుడు ఎం అప్పలరాజు ఆధ్వర్యంలో వారంతా అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత ఎనబై సంవత్సరాలు గా పేదలు లక్ష్మీ దేవి కొండ పై జీడి మామిడి తోటలు వేసుకొని వచ్చిన ఫలసాయంతో కుటుంబాలు పోషించుకుంటున్నామన్నారు. అనేక పర్యాయాలు రెవెన్యూ అధికారులకు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని అర్జీలు పెట్టుకున్న పట్టాలు ఇవ్వలేదని ప్రభుత్వం ప్రైవేటు కార్పొరేట్ కంపెనీకి ఆ భూములు ఎలా ఇస్తారని ప్రశ్నించారు.
2013 భూసేకరణ చట్టం ప్రకారం మూడు సంవత్సరాలకు పైగా ఎవరైనా పేదలు సాగు లో ఉంటే ఆ భూములు మీద సర్వ అధికారాలు సాగు దార్లు కే ఉంటాయని తెలిపారు. ఈభూములలో ఎటువంటి పనులు చేపట్టరాదని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. అప్పలరాజు, స్థానిక నాయకులు
డీ. క్రృష్ణ,వి. అప్పారావు,బి. బాబ్జీ,బి. నాయుడు,పి. గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# అమలాపురం స్మశానం ఆక్రమణ అన్యాయం



**నక్కపల్లి, పెన్ సత్తా, జులై 31:** నక్కపల్లి మండలం అమలాపురం గ్రామానికి చెందిన స్మశానం భూములను ఆక్రమించడం అన్యాయమని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం అప్పలరాజు అన్నారు. శుక్రవారం అమలాపురం స్మశాన వాటికను గ్రామస్తులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు లో భాగంగా పనులు చేపడుతున్న సూర్యోదయ సబ్ కాంట్రాక్టర్ ఎటువంటి అనుమతులు లేకుండా స్మశానం భూములను ఆక్రమించడం,స్మశానం కి వెళ్ళే సిమెంట్ రోడ్డు మీద నుండి బారీ వాహానాలు వెళ్లడం సరైనది కాదన్నారు. అంతే కాకుండా ప్రభుత్వ కాలువలు,చెరువులు అక్రమంగా ఆక్రమిస్తున్నారని దీని పై ఇప్పటికే అమలాపురం గ్రామ ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేశారన్నారు. రెండు రోజులలో సర్వే చేస్తామని అధికారులు తెలిపారని నాలుగు రోజులు అవుతున్నా స్పందన లేదన్నారు.
ప్రైవేటు ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కొరకు నిబంధనలకు విరుద్ధంగా స్మశానం భూములను, ప్రభుత్వ చెరువులు, కాలువలు ఆక్రమించడం చట్ట విరుద్ధమని తెలిపారు, అంతే కాకుండా పోలీసులు చట్టాలను, రాజ్యాంగాన్ని ఉల్లంఘించి గ్రామస్తులను బెదిరింపులకు గురి చేయడం మానుకోవాలని తెలిపారు. ఆక్రమణదారులను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వి. క్రృష్ణ,పి. తాతారావు,సి హెచ్. రాంబాబు,బి. లోవరాజు,వి. గోపి,వి. లోవరాజు,జీ. అన్నవరం,వి. సత్తిబాబు,పి. అమ్మోరియ్య తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ అక్రమాలపై సిపిఐ విచారణ జరపాలంటూ వైసీపీ శ్రేణులు ఆందోళన.



**కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ.**

**డిఆర్డీఓకు వినతిపత్రం అందజేత**



**పరవాడ పెన్ సత్తా, జులై 31:**డీఎస్సీ అక్రమాలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆందోళనను ఉధృతం చేసింది. దీనికి బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్
చేస్తూ డీఎస్సీ అక్రమాలపై సిబిఐతో విచారణ కోరుతూ వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్రవ్యాప్త కార్యక్రమంలో భాగంగా అనకాపల్లిలో శుక్రవారం వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ఆ ధ్వర్యంలో పార్టీ నేతలు కార్యకర్తలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా స్థానిక రింగ్ రోడ్ లో ఉన్న వైయస్ఆర్సీపీ క్యాంపు కార్యాలయం నుంచి బొడ్డేడ ఆధ్వర్యంలో పార్టీ
శ్రేణులు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా
వెళ్లారు. జిల్లా కలెక్టర్ అందుబాటులో లేకపోవ
దంతో బొడ్డేడ వైయస్సార్సీపి సమన్వయకర్తలు
పెట్ల ఉమాశంకర్ గణేష్, అదీప్ రాజ్, కంబాల జోగులు,మాజీ ఎంపీ డాక్టర్ బి వి సత్యవతి, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు దంతులూరి దిలీప్ కుమార్, వీసం రామకృష్ణ, వైసిపి అనకాపల్లి
నియోజకవర్గ పరిశీలకులు సతీష్ వర్మ, పార్టీ ముఖ్య నాయకులతోకలిసి డిఆర్డీ సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. అనంతరం బొడ్డేడ మాట్లాడుతూ వైసీపీ హయాంలో 40 లక్షల మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తే నేడు కూటమి ప్రభుత్వ పాలనలో 33 లక్షల మంది మాత్రమే చదువుతున్నారని పేర్కొన్నారు. సరైన మౌలిక వసతులు లేకపోవడంతో 7 లక్షల మంది పిల్లలు పాఠశాలలను వదిలి వెళ్ళిపోయారని విమర్శించారు. డీఎస్సీ నియామకాల్లో జరిగిన తప్పులకు నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు తక్షణమే చెల్లించాలని కోరారు. నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వీటిపై స్పందించకపోతే విద్యార్థులకు న్యాయం జరిగే వరకూ వైయస్సార్సీపి పోరుబాట కొనసాగిస్తుందని హెచ్చరించారు. ఆంధ్రప్ర దేశ్లో మెగా డీఎస్సీ నియామక ప్రక్రియలో జరిగిన అక్రమాలపై సిబిఐ
విచారణ జరిపించాలని ఆయన కోరారు. డీఎస్సీ పరీక్షల నిర్వహణలో ప్రశ్నాపత్రాల లీకేజీ, స్పోర్ట్స్ కోటా
అక్రమాలు జరిగాయి అంటూ ఆరోపించారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థను కూటమి ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని విమర్శించారు. గత వైసిపి హయాంలో నాడు నేడు పథకం కింద విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తే నేడు కూటమి ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తోందని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి పైల శ్రీనివాసరావు, మందపాటి జానకిరామరాజు, యువజన విభాగంజిల్లా అధ్యక్షుడు పుల్లేటి వెంకటేష్, యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు జాజుల రమేష్, అనకాపల్లి, కసింకోట ఎంపీపీలు గొర్లి లక్ష్మి గున్నయ్య నాయుడు,జీవీఎంసీ 80వ డివిజన్ వైసిపి ఇన్చార్జ్ కేఎం నాయుడు, 81వ డివిజన్ వైసిపి ఇన్చార్జ్ బొడ్డేడ శివ,82వ డివిజన్ వైసీపీ అధ్యక్షుడు అల్లు త్రినాథ్, 84 వ డివిజన్ వైసీపీ అధ్యక్షుడు కోరుకొండ రాఘవ, వైసిపి అనకాపల్లి మండల శాఖ అధ్యక్షుడు పెద్ది శెట్టి గోవింద్, కసింకోట మండల శాఖ అధ్యక్షుడు మలసాల కిషోర్, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆడారి కాశి బాబు,ఐటి విభాగం అధ్యక్షుడు పల్లేల సాయికిరణ్, వాలంటరీ విభాగం అధ్యక్షుడు కోన ఉమ, చేనేత విభాగం అధ్యక్షుడు ఆకుల సంతోష్, తదితరులతోపాటు పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమాజంలో గురువు స్థానం విశిష్టమైనది

టి.డి.పి.నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్



**నక్కపల్లి పెన్ సత్తా, జులై 31::**సమాజంలో ఉపాధ్యాయులకు ఉన్న స్థానం విశిష్టమైనదని టి. డి. పి. నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. శుక్రవారం మండలంలో పెదబోదుగల్లం హైస్కూల్ సాంఘికశాస్త్ర ఉపాధ్యాయురాలు ఎ. వి. ఎల్. ఎన్. ఎన్. కుమారి, ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ఆయన మూఖ్య అతిథిగా హాజరయ్యారు. హెచ్. ఎమ్. ఎస్. జయశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన అభినంధన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాలు సుదీర్ఘ, విశిష్ట సేవలను అందించి ఎందరో విద్యార్థుల జీవితాలకు బంగారు బాటలు వేసిన ఆమె సేవలను కోనియాడారు. అంకితభావం,నిస్వార్ధసేవ,నిజాయితీకి మారుపేరుగా నిలిచారని అన్నారు. అనంతరం పాఠశాల తరపున కుమారి మేడమ్ ను వేదమంత్రోచ్చారణల నడుమ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వై. సీ. పి. సీనియర్ నాయకులు వీసం రామకృష్ణ, గ్రామసర్పంచ్ మున్నీషాబేగం,రజాక్, శ్రీపాదసత్యదేవశర్మ,వివిధ ఉపాధ్యాయసంఘ అధ్యక్షులు ఏడిద కృష్ణ,టి. వి. రమణ, లతోపాటు గ్రామపెద్దలు మదీనా, విశ్రాంత ఉపాధ్యాయులు బి. లక్ష్మణరావు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెన్డౌన్ చేసి నిరసన తెలిపిన దస్తావేజులేఖర్లు.

**పెన్ సత్తా, జులై 31:**నక్కపల్లి సబ్ రిజిస్టర్ ఆఫీస్ పరిధిలోని తమ వృత్తిని కాపాడాలని పెన్డౌన్ చేసి నిరసన వ్యక్తం చేశారు. దస్తావేజు లేకర్ల పెన్డౌన్ సమ్మె 12 వ రోజుకు చేరుకుంది . దస్తావేజు లేఖరులు జీవో నెంబర్ 396 రద్దు చేయాలని తమ వృత్తికి భద్రత కల్పించాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా ఇదే వృత్తి మీద జీవిస్తూ మా కుటుంబాలను పోషించుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో దస్తావేజులేఖరుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దాతారం మురళీకృష్ణ , ఉపాధ్యక్షుడు ఎన్ వి రమణ, ట్రెజరర్ లోవరత్నం, సాయి తేజ, కూరపాటి సూర్యనారాయణ, నూకరాజు, గోవిందు, చిరంజీవి, బొంతు రాజు, లక్ష్మి, ధారబాబు, రమేష్, నవీన్, లోకేష్, అశోకు,తదితరులు పాల్గొన్నారు.

# రెడీమిక్స్ లారీ ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలు

ప్లాంట్ గేటు ఎదుట బంధువులు, గ్రామస్తుల ఆందోళన

**రాంబిల్లి పెన్ సత్తా, జులై 31:** రాంబిల్లి మండలం రాజుకోడూరులోని సర్వాణి రెడీమిక్స్ ప్లాంట్ సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. కృష్ణంపాలెం గ్రామానికి చెందిన లాలం జగదీష్ (28) సాయంత్రం 5.45 గంటల సమయంలో ఎస్సీజెడ్ కాలనీ నుంచి ద్విచక్రవాహనంపై కృష్ణంపాలెం వెళుతుండగా, సర్వాణి రెడీమిక్స్ ప్లాంట్‌కు చెందిన లారీ ఎదురుగా వచ్చి బైక్‌ను ఢీకొట్టినట్లు సమాచారం.
ఈ ప్రమాదంలో జగదీష్‌కు కాలు విరగడంతో పాటు చేతికి, ముఖం, గడ్డం భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం అనంతరం తీవ్ర రక్తస్రావం కావడంతో స్థానికులు అతడిని అచ్చుతాపురంలోని పవన్ సాయి ఆస్పత్రికి తరలించి చికిత్స కోసం చేర్పించారు. బాధితుడికి అత్యవసర చికిత్స అందిస్తున్నట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి.



ప్రమాదం జరిగిన వెంటనే ప్లాంట్ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపిస్తూ జగదీష్ బంధువులు, కృష్ణంపాలెం గ్రామస్తులు సర్వాణి రెడీమిక్స్ ప్లాంట్ గేట్ ముందు ఆందోళన చేపట్టారు.

## భోగాపురంలో బస్ పార్కింగ్, జనాభా తరలింపు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి.

అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్.



**అనకాపల్లి పెన్ సత్తా, జులై 31:** అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా భోగాపురంలో ఏర్పాటు చేసిన బస్ పార్కింగ్, జనాభా తరలింపు సదుపాయాలను అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జిల్లా జాయింట్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్ గురువారం ఉదయం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బస్ పార్కింగ్ ప్రాంతాలను సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రజల రాకపోకలు సజావుగా జరిగేలా జనాభా తరలింపు ప్రణాళికను సమర్థంగా అమలు చేయాలని ఆదేశించారు.

బస్సుల రాకపోకలకు అంతరాయం కలగకుండా ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజలు గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకునేలా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అవసరమైన చోట మార్గదర్శక బోర్డులు, సిబ్బంది నియామకం, తాగునీరు తదితర ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఏర్పాటును ముందస్తుగా పరిశీలించి లోపాలను వెంటనే సరిదిద్దాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ స్పష్టం చేశారు

## సాధన మార్గమే విజయానికి సోపానం.

మనోవికాస నిపుణులు రాంబుడ్డి గణపతి





**కవిటి పెన్ సత్తా, జులై 31:**విద్యార్థి దశ నుండి సాధన మార్గాన్నే చోదక శక్తిగా ఎంచుకొని విజయతీరాలకు చేరుకోవాలని,ఎన్ని గంటలు చదివామని కాకుండా ఎంత పరిజ్ఞానం సొంతం చేసుకున్నాము అనేదే లక్ష్యంగా విద్యార్థులు చదవాలని, ప్రముఖ మనో వికాస నిపుణులు రాంబుడ్డి గణపతి విద్యార్థులను ఉద్బోధించారు. శుక్రవారం కవిటి కేజీబీవీ స్కూలులో సాధన మార్గాలు - విజయ సూత్రాలు అనే అంశంపై మాట్లాడుతూ ప్రపంచంలో జవాబు లేని ప్రశ్న లేదని జవాబును వెతికే ప్రయత్నం చేయాలి గాని ఎదురు చూస్తే కాలం గడిచిపోతుందని, వర్తమానాన్ని వృధా చేస్తే భవిష్యత్తు ప్రశ్నార్థకమేనని హితవు పలికారు. తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు సలహాలతో ఉన్నత మార్గాలు ఎంచుకొని ముందుకు సాగితే ఉపాధి అవకాశాలు తమంతటవే వస్తాయని సూచించారు. విద్యార్థుల స్వీయ లోపాలు కారణంగా ఫలితాలు తారుమారైతే తల్లిదండ్రులు ఉపాధ్యాయులు వ్యవస్థలను నిందించడం సరికాదన్నారు.విద్యార్థి దశ లో ఆత్మహత్యలు ఆకర్షణలకు దూరంగా ఉండాలని హితబోధ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పొల్లాయి. లక్ష్మీదేవి,అధ్యాపక సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కర్ణం ధర్మశ్రీ జన్మదిన వేడుకలు





**ఎలమంచిలి పెన్ సత్తా, జులై 31:.** ఎలమంచిలి నియోజకవర్గ వైయస్ఆర్సీపీ పార్టీ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ జన్మదిన వేడుకలు ఎలమంచిలి పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు . ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ బోధపు గోవిందు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బోద్దపు ఎర్రయ్య దొర మాట్లాడుతూ రాజకీయంగా 30 సంవత్సరాల చరిత్ర కలిగిన రాజకీయ వ్యక్తి అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరము పోరాడే యోధుడని అన్నారు. పంచదారల ఉమా ధర్మ లింగేశ్వర స్వామి ఆలయ పనిగిరి పర్వతం అక్రమ మైనింగ్ వ్యతిరేక కార్యక్రమంలో పోరాట పట్టిమను ప్రజలు గమనించారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సేనాపతి సంధ్యారాం. వైస్ చైర్మన్ అర్రేపు గుప్తా. పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాధరావు. కౌన్సిలర్లు పిట్ట సత్తిబాబు. దూది నరసింహమూర్తి. దుంగ అచ్యుతరావు. వైయస్సార్ సిపి నాయకులు కొఠారి కొండబాబు. దాసరి కుమార్. కోడిగుడ్డు రమణ. యూటీఆర్. త్రినాధ రావు,పిల్లా త్రినాథ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోరింటాకు కార్యక్రమం.





**పరవాడ పెన్ సత్తా, జులై 31::** మండలం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం గోరింటాకు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గోరింటాకు ప్రాధాన్యత, ఆషాడ మాసంలో చేయకూడని చేసే కార్యక్రమాలను సమస్త ఫౌండేషన్ ప్రతినిధులు బాలికలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్వదినాల మాసం ఆషాఢం! తెలుగు సంవత్సరంలో నాలుగో నెల.

ఎలాంటి శుభకార్యాలూ తలపెట్టకపోయినా... జ్ఞానాన్ని ప్రసాదించే గురువుని మనసారా పూజించేందుకూ, ముల్లోకాలనూ పాలించే జగన్మాతను కొలిచేందుకూ విష్ణుమూర్తిని స్మరించేందుకూ... అనువైన మాసం ఆషాఢం. ఈ ఏడాది ఆషాఢ మాసం జులై 15న ప్రారంభమై ఆగస్టు 12న చుక్కల అమావాస్యతో ముగుస్తుంది. ఇది ప్రకృతి, మానవ జీవన శైలితో ముడిపడి ఉంటుందన్నారు.

సనాతన ధర్మంలో కాల గణన కేవలం ఒక తేదీల పట్టిక కాదు.. ప్రకృతి గమనంతో, మానవ జీవన సరళితో ముడిపడిన ఒక అద్భుత వైజ్ఞానిక విజ్ఞానం. హిందూ చాంద్రమాన క్యాలెండర్ ప్రకారం శ్రావణ, కార్తీక మాసాల వలె విశిష్టమైన ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన 'ఆషాఢ మాసం'

సనాతన ధర్మంలో చాంద్రమాసాల పేర్లు సాధారణంగా ఆ మాసంలోని పౌర్ణమి రోజున చంద్రుడు ఏ నక్షత్రానికి సమీపంలో ఉంటాడో దాని వల్లే ఈ మాసానికి ఆషాఢం అని పేరు. సంస్కృతంలో 'ఆషాఢ' అనే పదానికి 'అజేయమైనది', 'అపరాజితమైనది' అని అర్థం ఉంది. అందువల్ల ఈ మాసం పేరును విజయానికి, దృఢత్వానికి, ఆధ్యాత్మిక స్థైర్యానికి ప్రతీకగా భావిస్తారు. ఈ మాసంలో ప్రజలు అనారోగ్య సమస్యలు, కష్టాలతో సతమతం అవుతారు. అయితే వాటిని జయించి, బతకగలిగే శక్తి వారికి ఆ భగవంతుడి ఇస్తాడంట. అందువలన ఈ మాసానికి చాలా ప్రత్యేకత ఉంటుంది. చాలామందికి ఆషాఢం అంటే చెడ్డ మాసం అనే అభిప్రాయం ఉంది. కానీ, అది సరైంది కాదు. ఈ మాసంలో నెగటివ్ ఎనర్జీ చాలా ఎక్కువగా ఉంటుందని, ఈ సమయంలో అమ్మవారు పుట్టింటికి వస్తుందట. అలా వచ్చే శక్తి స్వరూపిణికి బోనంతోపాటు సారెను సమర్పిస్తే... తన చల్లని చూపులతో అనుగ్రహిస్తుందనీ, ఆయురారోగ్యాలనూ ప్రసాదిస్తుందనీ విశ్వాసం.

మిగిలిన నెలలతో పోలిస్తే సూర్యుడు మిథునరాశిలో ఉన్నప్పుడు వచ్చే ఆషాఢ మాసాన్ని శూన్యమాసంగా పేర్కొన్నారు. అయితే, ఇక్కడ శూన్యం అంటే అశుభం అని కాదు. వివాహం, గృహప్రవేశం, ఉపనయనం వంటి శుభకార్యాలు ఈ కాలంలో చేయరాదని శాస్త్రం చెబుతోంది. కానీ దైవారాధన, జపం, తపస్సు, వ్రతాలు, గురుపూజలకు మాత్రం ఈ మాసం అత్యంత శ్రేష్ఠమైనది. అంతేకాదు, పూర్వకాలంలో ఇదే వర్షాకాల ప్రారంభం. రైతులందరూ వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉండేవారు. ఆషాఢ మాసం యొక్క ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను మరింత బలపరుస్తుంది.

ఆషాఢ శుద్ధ ఏకాదశికి 'తొలి ఏకాదశి' అని పేరు. ఈ రోజునే శ్రీమన్నారాయణుడు యోగనిద్రలోకి వెళ్లి మళ్లీ నాలుగు నెలల తర్వాత.. అదీ కార్తిక శుద్ధ ఏకాదశినాడు మేల్కొంటాడట. అందుకే దీన్ని శయన ఏకాదశిగానూ పిలుస్తారు. ఈ నాలుగు నెలల కాలాన్ని పవిత్రంగా పరిగణించడం వల్లే కొందరు తొలి ఏకాదశి నుంచి చాతుర్మాస దీక్షనూ ఆరంభిస్తారు.

ఆషాఢ మాసంలో కొత్తగా పెళ్లయిన జంటలు దూరంగా ఉండాలిని.. అత్త కోడళ్లు ఎదురుపడకూదని, ఒకే గడప దాటకూడదని ఆచారం ఉంది. అయితే దీని వెనుక కూడా శాస్త్రీయ పరమైన కారణాలు ఉన్నాయని పెద్దలు చెబుతారు.దీని ప్రధాన కారణం ఈ మాసంలో స్త్రీ నెల తప్పితే 9 నెలల తర్వాత మార్చి నుంచి మే నెల మధ్య కాలంలో ప్రసవం జరుగుతంది. ఈసమయంలో ఎండలు, వేడి తీవ్రత ఎక్కువగా ఉంటుంది కాబట్టి పుట్టిన శిశువు ఈ వాతావరణం ఇబ్బందికరంగా ఉంటుందని ఈ ఆచారాన్ని ఆచరించారు. అందువల్ల ఈ ఆచారం మూఢనమ్మకం కాదు. వ్యవసాయం, కుటుంబ సామరస్యం, తల్లీబిడ్డల ఆరోగ్యం.. ఈ మూడింటినీ దృష్టిలో ఉంచుకొని మన పూర్వీకులు ఏర్పాటు చేసిన ఒక సామాజిక సంప్రదాయం అని అర్థం చేసుకోవాలి.

గోరింటాకు అలంకరణ.. ఆయుర్వేద ఆరోగ్య రహస్యం

ఆషాఢంలో మహిళలు, పిల్లలు చేతులకు, కాళ్లకు గోరింటాకు పెట్టుకోవడం వెనుక ఒక గొప్ప ఆరోగ్య సూత్రం దాగి ఉంది. ఆయుర్వేద గ్రంథాలలో గోరింటాకును 'మదయంతిక' అని పిలుస్తారు. వర్షాకాల ప్రారంభంలో వచ్చే ఈ మాసంలో వాతావరణ మార్పుల వల్ల శరీరంలో పిత్తదోషం పెరుగుతుంది. గోరింటాకుకు శరీరంలోని అధిక ఉష్ణాన్ని తగ్గించి, చల్లదనాన్నిచ్చే అద్భుత గుణం ఉంది. వర్షాల వల్ల కాళ్లు, చేతులు తడవడం వల్ల వచ్చే ఇన్ఫెక్షన్ల నుండి ఇది చర్మానికి రక్షణ కవచంలా పనిచేస్తుంది. కాలక్రమేణా ఈ ఆరోగ్య నియమం మన సంస్కృతిలో సౌభాగ్యానికి ప్రతీకగా, ఒక శుభప్రదమైన ఆచారంగా రూపాంతరం చెందింది. పరవాడ పంచాయతీ గ్రామంలో బాలికల హాస్టల్ పిల్లలకు గోరింటాకు కార్యక్రమం లో విశాఖ జిల్లా మహిళా సహకన్వీనర్ పెదపాటి కృష్ణవేణి మాట్లాడుతూ ఆధ్యాత్మిక విషయాలు హాస్టల్ వార్డెన్ సుజాత మీకు తల్లి వంటిదని మీ ఇంట్లో మీ అమ్మ నీకు ఎటువంటి సేవలు చేస్తారు అంతకంటే ఎక్కువగా సేవలు చేసి మిమ్మల్ని అందరిని ఒకే కుటుంబంగా చూడడం గొప్పతనం అని చెప్పడం జరిగింది.

ఇన్ని గొప్ప ఆధ్యాత్మిక విశేషాలున్న ఆషాఢ మాసంలో దేవీదేవతలు, గురువులను ఆరాధిద్దాం. ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందుదాం. అని పరవాడ మండలం మహిళా కన్వీనర్ బొద్దపు నూకరత్నం చెప్పడం జరిగింది. ఈకార్యక్రమంలోకింతాడ వరలక్ష్మి, జయతి సూర్యకుమారి, కింతాడ బోయమ్మ, పీత అరుణకుమారి, రీసు అప్పలకొండమ్మ, పి రామచంద్రరావు, ధర్మప్రచారక్ వి అప్పలనాయుడు పాల్గొన్నారు.





## శివాలయం పుష్కరిణికి శ్రీ విజ్ఞాన్ విద్యాసంస్థ 50 వేలు విరాళం...



**చోడవరం పెన్ సత్తా, జులై 31::**మండలంలోని ఎంతో ప్రసిద్ధిగాంచిన స్వయంభు శివాలయం పుష్కరిణి ఏర్పాటులో భాగంగా ఐరన్ నిమిత్తం శ్రీ విజ్ఞాన్ విద్యాసంస్థ వారు 50 వేలు విరాళం స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ విజ్ఞాన్ జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ ఈర్ల గోవిందరావు, డైరెక్టర్లు బీవీ రామకృష్ణ, బిజీ దామోదర్, వై శ్రీను పాల్గొన్నారు...

## పాఠశాల విద్యార్థులుకి డైరీలు పంపిణీ.

**కవిటి పెన్ సత్తా, జులై 31:**మండలం లో దూగానపుట్టుగ గ్రామం లో మోడల్ ప్రాథమిక పాఠశాల నందుశుక్రవారం 65 విద్యార్థులుకు దూగానపుట్టుగ పాఠశాల పూర్వ విద్యార్థి,ప్రస్తుతం డాక్టర్ గా ఉన్నత స్థాయిలో స్థిరపడిన డాక్టర్ బి.ధర్మేంద్ర పాఠశాలలోని విద్యార్థులు అందరికి డైరీలు అందజేయడం జరిగినది. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అందరూ బాగా చదివి తల్లిదండ్రులుకి, గ్రామానికి,మంచిపేరు తీసుకురావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎమ్ జోష్నా, ఉపాధ్యాయులు బి.కామేష్ రెడ్డి,దుగాన. హేమారావు,నూకరాజు,గంగారావు,సిసింద్రీ,గిరి,మహి



ళలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ ఏర్పాట్లు పరిశీలన....





**చోడవరం పెన్ సత్తా, జులై 31::**భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ ఏర్పాట్లను ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజుఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖర్ కలిసి పరిశీలించారు.

రాష్ట్ర అభివృద్ధిలో మరో మైలురాయిగా నిలవనున్న ఈ ప్రతిష్మాత్మక ప్రాజెక్టు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని ప్రారంభోత్సవ ఏర్పాట్లను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పోరేషన్ డైరెక్టర్ బొడ్డేడ నాగ గంగాధర్, మండల పార్టీ ప్రెసిడెంట్ కని శెట్టి మచ్చిరాజు, టిడిపి యువ నాయకుడు సకురు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు...

## స్థానిక పత్రికలపై చిన్న చూపు తగదు.

### మంత్రి ఆదేశాలను భేఖాతరు చేసిన సమాచార శాఖ అధికారులు .

### భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవ కవరేజ్ లో స్థానం లేని స్థానిక పత్రికలు .

**విశాఖపట్నం పెన్ సత్తా, జులై 31:**సమాచార శాఖ అధికారులు స్థానిక పత్రికలను చిన్నచూపు చూసే ధోరణి రోజురోజుకు పెరుగుతుంది. ఉత్తరాంధ్రకు మణిదీపంగా చెప్పుకుంటున్న భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు ఎయిర్ పోర్ట్ ప్రారంభోత్సవ కవరేజ్ కు స్థానిక పత్రికలకు పాసులు జారీ చేయకుండా వివక్ష చూపుతున్నారు. అదేమంటే అక్కడ అకామిడేషన్ సమస్యలంటూ కారణాలు చెబుతున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొన్న ఈ కార్యక్రమానికి మూడు లక్షల మంది జనాన్ని తరలించి వారికి అన్ని ఏర్పాట్లు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇంతమందిని తీసుకొస్తున్న ఆ కార్యక్రమానికి స్థానిక పత్రికలే వారికి బరువైపోయాయి. కేవలం విశాఖ నగరం నుంచి పెద్ద పత్రికలు, చానళ్లకు 50 మందికి మాత్రమే పాసులు జారీ చేసి మిగతా స్థానిక పత్రికలకు మొండి చెయ్యి చూపారు.ఇదే విషయం గత బుధవారం విజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో సమాచార ,పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి దృష్టికి తీసుకొని వెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారు. స్థానిక పత్రికలకు 15 పాసులు వరకు ఇవ్వాలని మంత్రి సమాచార శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అయినా వారిలో చలనం లేదు. స్థానిక పత్రికలకు ఎందుకు కవరేజ్ పాసులు ఇవ్వలేదంటే వారు చెప్పే వాదన విచిత్రంగా ఉంది. జిఎంఆర్ వారే మీడియా జాబితా తయారు చేశారంటూ , వారికి కార్పొరేట్ కమ్యూనికేషన్స్ ఉందంటూ నమ్మబలుకు తున్నారు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమానికి మీడియాను పరిమితం చేసే అధికారం జిఎంఆర్ కు ఎందుకు ఉంటుంది. ఉత్తరాంధ్ర మూడు జిల్లాల స్థానిక పత్రికలు 50 వాసులు ఏర్పాటు చేస్తే వారికిచ్చే నష్టమేముంటుంది.

# భోగాపురంపై క్రెడిట్ వార్...

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ వేళ ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో క్రెడిట్ వార్ నడుస్తోంది. ఎయిర్‌పోర్ట్ క్రెడిట్ కోసం అధికార, విపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. భోగాపురం క్రెడిట్ తమకే దక్కుతుందని మాజీ సీఎం జగన్ అంటే.. కూటమికే క్రెడిట్ ఇవ్వాలని సీఎం చంద్రబాబు అంటున్నారు. ఈ ఇద్దరిలో భోగాపురం క్రెడిట్ ఎవరిది?..విజయనగరం జిల్లా భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభానికి సిద్ధమైంది. ఆగస్టు 1న ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంతో ఉత్తరాంధ్రలో పండగ వాతావరణం కనిపిస్తోంది. ఇలాంటి సమయంలో భోగాపురం ఎయిర్‌పోర్ట్ క్రెడిట్ ఎవరికి దక్కుతుందనే అంశం తెరపైకి వచ్చింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి క్రెడిట్ ఇవ్వాలని జగన్ అంటుంటే.. కూటమి ప్రభుత్వానికే క్రెడిట్ దక్కుతుందని అధికార పార్టీలు అంటున్నాయి. భోగాపురం విమానాశ్రయం క్రెడిట్‌ను చోరీ చేసేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. తాను ఏమీ చేయకపోయినా కీర్తి తనకే దక్కాలంటూ క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని ఎద్దేవా చేశారు. వైఎస్సార్‌సీపీ హయాంలో అన్ని పనులు ఓ కొలిక్కి తీసుకొచ్చామన్నారు.అయితే అసలు ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేసి కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది తామేనని చంద్రబాబు అంటున్నారు. కేంద్రం నుంచి అనుమతులు తీసుకొచ్చి భూసేకరణ ప్రారంభించి శంకుస్థాపన చేశామన్నారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 31 నెలల రికార్డు సమయంలో పూర్తి చేసిన ఘనత తమకు దక్కుతుందన్నారు. ఈ ఇద్దరి వాదనలు పక్కన పెడితే.. అసలు భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు బీజం ఎప్పుడు పడింది?.. 2016లో ప్రతిపాదనల దగ్గర నుంచి 2026 ప్రారంభోత్సవం వరకు ఏ ప్రభుత్వ హయాంలో ఏ పనులు జరిగాయో తెలుసుకుందాం..



**2014 నుంచి 2019 వరకు ఏం జరిగింది?**

రాష్ట్ర విభజన తర్వాత 2014 నుంచి విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్‌లో కీలకంగా మారింది. సాగరతీర నగరం పారిశ్రామికంగా, పర్యాటకంగా అభివృద్ధి చెందుతోంది. అక్కడ ఉన్న విమానాశ్రయం రక్షణ శాఖ ఆధీనంలో ఉంది. ఈ విషయాన్ని గమనించి అప్పటి చంద్రబాబు ప్రభుత్వం.. ఉత్తరాంధ్రలో మరో విమానాశ్రయం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని భావించింది. 2016లో మరో కొత్త అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. కొత్తగా ప్లాన్ చేస్తున్న ఎయిర్‌పోర్ట్ విశాఖపట్నానికి సమీపంలో ఉంటే బావుంటుందని భావించారు.. అందుకే భోగాపురంలో నిర్మించాలని ప్రతిపాదించగా కేంద్రం నుంచి గ్రీన్‌సిగ్నల్ వచ్చింది. అదే ఏడాది కేంద్ర పౌర విమానయాన శాఖ నుంచి టెక్నికల్, సైట్ అనుమతులు వచ్చాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు 15,000 ఎకరాల భూమిని సేకరించాలని భావించారు.. కానీ 2,700 ఎకరాలకు తగ్గించి భూసేకరణ ప్రారంభించారు. 2019 ఫిబ్రవరి 14న చంద్రబాబు చేతుల మీదుగా ఎయిర్‌పోర్ట్ కోసం శంకుస్థాపన చేశారు. 2019 ఏప్రిల్ నెలలో జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చింది.

**2019-2024 మధ్య ఏం జరిగింది?**

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భోగాపురం విమానాశ్రయానికి సంబంధించిన భూసేకరణకు సంబంధించి అంశాలపై ఫోకస్ పెట్టింది. కోర్టు వివాదాలు, కేసుల్ని పరిష్కరించింది.. ఇందుకోసం భూసేకరణను 2200 ఎకరాలకు కుదించింది. భూ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ కాలనీలు నిర్మించి పునరావాసం కల్పించారు. అనంతరం భోగాపురం విమానాశ్రయం పనులకు సంబంధించి జీఎంఆర్ సంస్థతో కన్సెషన్ అగ్రిమెంట్ చేసుకున్నారు. ఎయిర్‌పోర్ట్‌కు అవసరమైన ఎన్వోసీలు సహా మిగిలిన అనుమతుల్ని పొందారు. 2023 మే 3న అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి శంకుస్థాపన (రెండోసారి) చేశారు. అలాగే విశాఖపట్నం నుంచి భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు వేగంగా చేరుకునేలా 77 మీటర్ల వెడల్పుతో, రూ. 6,300 కోట్ల ఖర్చుతో 55 కి.మీ. మేర ఆరు లేన్ల హైవేను కేంద్రం ప్రకటించింది. 2023 నవంబర్‌లో రన్‌వే, టెర్మినల్ బిల్డింగ్ పనులు ఊపందుకున్నాయి. అయితే 2024లో జరిగిన ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.

**2024-2026 హయాంలో ఏ పనులు చేశారు?**

2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భోగాపురం విమానాశ్రయం పనులపై ఫోకస్ పెట్టారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన రామ్మోహన్ నాయుడు పౌర విమానయాన శాఖ మంత్రి కావడంతో పనుల్లో వేగం పెరిగింది. ఏటీసీ టవర్, అప్రోచ్ రోడ్లు, ఇంటర్నల్ వర్క్స్, సాంకేతిక పనులు ఊపందుకున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా స్వయంగా అక్కడ పనుల్ని పరిశీలించారు. 2024లో రన్‌వే, ట్యాక్సీవేలు, అప్రాన్ పనులు, టెర్మినల్ బిల్డింగ్ పనులు వేగవంతం చేశారు. ఎయిర్‌పోర్ట్‌లోని ప్యాసింజర్ టెర్మినల్ బిల్డింగ్, కార్గో కాంప్లెక్స్, ఐరన్ స్ట్రక్చర్ పనులు పూర్తయ్యాయి. 2024లో ఈ విమానాశ్రయానికి కూటమి ప్రభుత్వం మన్యం వీరుడు 'అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం' గా పేరుపెట్టింది. అలాగే ఎయిర్‌పోర్టుకు జాతీయ రహదారి నుంచి అనుసంధానించే అప్రోచ్ రోడ్ల పనులు మొదలుపెట్టారు. 2025లో టెర్మినల్ లోపల బ్యాగేజ్ హ్యాండ్లింగ్ సిస్టమ్స్, సెక్యూరిటీ స్కానింగ్, ఆటోమేటెడ్ వ్యవస్థలకు సంబంధించిన పనులు పూర్తి చేశారు. అలాగే ఏటీసీ టవర్ నిర్మాణం ముగిసింది.. అక్కడ అవసరమైన రాడార్, కమ్యూనికేషన్ సిగ్నల్ పరికరాలను అమర్చారు. 2025లో మొదటిసారి తేలికపాటి విమానం సాయంతో ట్రయల్ రన్ పూర్తిచేసి.. ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లేందుకు అవసరమైన రోడ్ల పనులు కూడా చేపట్టారు. 2026 జనవరి 4న భోగాపురం ఎయిర్‌పోర్ట్ రన్‌వేపై తొలి వ్యాలిడేషన్ ఫ్లైట్ (ట్రయల్ రన్) విమానం ల్యాండ్ అయ్యింది. అంతేకాదు ఐ+జూా (డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్) నుంచి అవసరమైన ఏరోడ్రోమ్ లైసెన్స్‌తో పాటు సేఫ్టీ, ఫైర్, పర్యావరణ అనుమతులు వచ్చాయి. అలాగే ఎయిర్‌పోర్ట్ లోపల ఉత్తరాంధ్ర సంస్కృతి ప్రతిబింబించేలా ఇంటీరియర్ ఆర్ట్ వర్క్స్ పనులు పూర్తి చేశారు. ఎయిర్‌పోర్ట్ నుంచి నేషనల్ హైవేను కలిపే ముఖ్యమైన ఫ్లైఓవర్ పనులు పూర్తి చేశారు.భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం క్రెడిట్ ఎవరిది అనే చర్చను పక్కన పెడితే.. అటు వైఎస్సార్‌సీపీ, ఇటు కూటమి ప్రభుత్వాలు ఈ ప్రాజెక్ట్‌లో కీలకపాత్ర పోషించాయి. 2016లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఈ ఎయిర్‌పోర్ట్‌కు బీజం పడింది. ప్రాజెక్ట్ ఆలోచన, ప్రతిపాదనతోపాటు కేంద్రం అనుమతులు సాధించింది చంద్రబాబు హయాంలోనే. అలాగే పనులను వేగవంతం చేసి, ఎయిర్‌పోర్ట్ నిర్మాణాన్ని పూర్తి చేసింది కూడా కూటమి ప్రభుత్వం హయాంలోనే. అయితే జగన్ హయాంలో భూ వివాదాలు, కోర్టు కేసులను పరిష్కరించారు. జీఎంఆర్‌తో ఒప్పందం చేసుకొని భూమిని అప్పగించారు. రన్ వే నిర్మాణం, గ్రౌండ్ లెవలింగ్ లాంటి పనులు వైసీపీ హయాంలోనే మొదలయ్యాయి. విజన్, పనులను వేగవంతంగా పూర్తి చేసిన విషయంలో క్రెడిట్ టీడీపీది కాగా.. భూసమస్యల పరిష్కారం, కన్సెషన్ ఒప్పందం విషయంలో క్రెడిట్ వైఎస్సార్‌సీపీకి ఇవ్వొచ్చు. అంటే భోగాపురం క్రెడిట్ ఈ రెండు పార్టీలదీ.

# 3 ఏళ్లలో 30 మండలి ఖాళీలు

ఆంధ్రప్రదేశ్ రాజకీయం ప్రస్తుతం శాసనమండలి నామినేటెడ్ స్థానాల చుట్టూ తిరుగుతోంది. గవర్నర్ కోటాలో ఖాళీగా ఉన్న రెండు ఎమ్మెల్సీ పదవుల కోసం తెలుగుదేశం పార్టీలో దాదాపు ఇరవై మందికి పైగా సీనియర్ నేతలు తీవ్రంగా పోటీ పడుతుండటం అమరావతి వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. అయితే, ప్రస్తుతం ఖాళీ అయిన రెండు స్థానాల కోసమే క్యూలో నిలబడి అసంతృప్తికి లోనుకావాల్సిన అవసరం లేదని, కాస్త ఓపిక పడితే ఆశావహులందరికీ పదవులు దక్కడం ఖాయమని సమగ్ర గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. శాసనసభలో కూటమికి ఉన్న తిరుగులేని 164 స్థానాల బలం ఆధారంగా రాబోయే మూడేళ్లలో మండలి మాత్రమే కాకుండా పార్లమెంట్ ఎగువ సభ అయిన రాజ్యసభ సీట్లు కూడా ఏకపక్షంగా కూటమి ఖాతాలోనే పడనున్నాయి.ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలోని మొత్తం 58 స్థానాలు ఉన్నాయి. 2026 నుంచి మార్చి 2029 నాటికి సుమారు 30కి పైగా సభ్యుల పదవీ కాలం ముగియనుంది. ఇందులో ఎమ్మెల్యే కోటా, స్థానిక సంస్థల కోటా, గవర్నర్ నామినేటెడ్, ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాలు ఉన్నాయి. గతంలో వైఎస్ఆర్‌సీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ ఖాతాలో పడిన స్థానాలన్నీ వరుసగా ఖాళీ అవుతూ వస్తున్నాయి. అసెంబ్లీలో ప్రతిపక్షానికి కనీస బలం కూడా లేకపోవడంతో, త్వరలో ఖాళీ కాబోయే ప్రతి ఒక్క సీటూ పోటీయే లేకుండా ఏకగ్రీవంగా టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఖాతాలోనే పడనున్నాయి. ముఖ్యంగా 2026 నుంచి 2027 చివరి నాటికి గవర్నర్ నామినేటెడ్ కోటాలో 6 సీట్లు, ఎమ్మెల్యే కోటాలో దాదాపు 7 సీట్లు అందుబాటులోకి రానున్నాయి. దీనికి తోడు స్థానిక సంస్థల కోటాలో కూడా 10 స్థానాల గడువు ముగియనుంది. అప్పటికి స్థానిక ఎన్నికలు అయిపోతాయి. సహజంగానే అధికార పార్టీకి అడ్వాంటేజ్ ఉంటుంది. అసెంబ్లీలో కూటమికి ఉన్న సంపూర్ణ ఆధిక్యంతో ఎమ్మెల్యే కోటాలోని స్థానాలన్నీ కూటమికే దక్కుతాయి. మెజారిటీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు కూటమి వైపు మొగ్గు చూపడం లేదా ఖాళీలు ఏర్పడటంతో ఆయా జిల్లాల్లో కూటమి అభ్యర్థుల విజయం సునాయాసంగా మారనుంది.2029 మార్చి నాటికి ఎమ్మెల్యే కోటాలో మరో 7 స్థానాలు ఖాళీ కానుండటంతో పాటు, పట్టభద్రుల. ఉపాధ్యాయుల స్థానాల గడువు కూడా పూర్తికానుంది. పట్టభద్రుల స్థానాల్లో ఇప్పటికే కూటమికి విపరీతమైన ఆమోదయోగ్యత ఉందని గత ఫలితాలు నిరూపించాయి. దీనివల్ల నాటి ఎన్నికల నాటికి శాసనమండలిలో వైఎస్ఆర్‌సీపీ ప్రాతినిధ్యం దాదాపు శూన్యానికి చేరుకుని, మండలిలో ఎన్డీయే కూటమికి తిరుగులేని సంపూర్ణ మెజార్టీ లభిస్తుంది. కేవలం శాసనమండలి మాత్రమే కాదు, ఢిల్లీలోని రాజ్యసభ సీట్ల సమీకరణలు కూడా కూటమికి అత్యంత సానుకూలంగా మారాయి. ఎంపీల పదవీకాల ముగింపు క్రమంలో 2028లో ఖాళీ కానున్న నాలుగు రాజ్యసభ స్థానాలు నూరు శాతం కూటమి ఖాతాలోనే పడనున్నాయి. కేంద్రంలోనూ ఎన్డీయే భాగస్వామిగా ఉన్న టీడీపీ-జనసేనలకు ఈ రాజ్యసభ స్థానాలు దక్కడం వల్ల జాతీయ రాజకీయాల్లోనూ కూటమి నేతల ప్రాధాన్యత, ప్రాతినిధ్యం మరింత పెరగనుంది.ఈ పరిణామాలన్నింటినీ విశ్లేషిస్తే, ప్రస్తుతం గవర్నర్ కోటాలోని రెండు ఎమ్మెల్సీ పదవుల కోసం టీడీపీ అగ్రనేతలపై ఒత్తిడి తేవడం లేదా నిరాశకు గురికావడం సమంజసం కాదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మూడేళ్ల వ్యవధిలో దాదాపు 30కి పైగా ఎమ్మెల్సీ స్థానాలు, 4 రాజ్యసభ స్థానాలు అందుబాటులోకి రానున్నందున.. పార్టీ కోసం పనిచేసిన సీనియర్లు, సామాజిక సమీకరణల్లో వెనుకబడిన నాయకులు, ఎన్నికల్లో త్యాగాలు చేసిన అభ్యర్థులకు విడతల వారీగా పదవులు అప్పగించేందుకు చంద్రబాబు వద్ద స్పష్టమైన రోడ్‌మ్యాప్ ఉందని చెబుతున్నారు. పార్టీ శ్రేణులు ఓపిక పడితే ప్రతి అర్హులైన నాయకుడికీ తగిన గుర్తింపు లభించడం ఖాయమని అంటున్నారు.

# భారతికి కిలక బాధ్యతలు

వైసీపీలో అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాత్ర ఎంత కీలకమో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు ఆయన నాయకత్వమే ప్రధాన బలంగా నిలిచింది. పార్టీ విజయాలు, పరాజయాలు, రాజకీయ నిర్ణయాలు అన్నీ కూడా జగన్ చుట్టూనే తిరిగాయి. అయితే మారుతున్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో పార్టీ నిర్వహణలో మరో కీలక నాయకత్వం అవసరమనే చర్చ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది.గతంలో విజయసాయిరెడ్డి పార్టీ వ్యవహారాల్లో కీలక పాత్ర పోషించారని భావించేవారు. ఆయన పార్టీకి దూరమైన తర్వాత ఆ బాధ్యతలను సజ్జల రామకృష్ణారెడ్డి సమన్వయం చేస్తున్నారని ప్రచారం ఉన్నప్పటికీ, పార్టీ అంతర్గత వ్యవహారాల్లో ఇంకా మార్పులు అవసరమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు నేతలు కోటరీ రాజకీయాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారనే ప్రచారం కూడా సాగుతోంది.ఈ పరిస్థితుల్లో భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని జగన్ కొత్త వ్యూహం సిద్ధం చేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. రానున్న సంవత్సరాల్లో ఆయన ప్రజల మధ్య ఎక్కువ సమయం గడపాలని, రాష్ట్రవ్యాప్తంగా విస్తృత పర్యటనలు చేపట్టాలని భావిస్తున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. అలాంటి సమయంలో పార్టీ రోజువారీ వ్యవహారాలను చూసుకునే నమ్మకమైన నాయకత్వం అవసరమని ఆయన భావిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. జగన్ సతీమణి వైఎస్ భారతి పేరు ఎక్కువగా వినిపిస్తోంది. కుటుంబ సభ్యురాలు కావడం, సంస్థాగత వ్యవహారాలపై అవగాహన ఉండడం, నాయకత్వంపై పూర్తి విశ్వాసం ఉండడం వంటి కారణాలతో ఆమెకు కీలక బాధ్యతలు అప్పగించే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఇతర నేతలకు అలాంటి బాధ్యతలు ఇస్తే అంతర్గత విభేదాలు వచ్చే అవకాశం ఉంటుందని కొందరు అభిప్రాయపడుతుండగా, భారతి అయితే అందరినీ సమన్వయం చేయగలరని కూడా అంటున్నారు.ఇప్పటి వరకు భారతి ప్రత్యక్ష రాజకీయాల్లో పెద్దగా చురుకుగా కనిపించలేదు. అయితే ఎన్నికల సమయంలో పులివెందుల ప్రాంతంలో జగన్ తరఫున ప్రచారం నిర్వహించిన సందర్భాలు ఉన్నాయి. అలాగే వ్యాపార, సంస్థాగత అంశాల నిర్వహణలో ఆమెకు అనుభవం ఉందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ అనుభవం పార్టీ నిర్వహణలో కూడా ఉపయోగపడుతుందని కొందరు విశ్లేషిస్తున్నారు.రానున్న సాధారణ ఎన్నికల్లో కడప లోక్‌సభ స్థానం నుంచి భారతిని పోటీ చేయించే అవకాశాన్ని జగన్ పరిశీలిస్తున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఆ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్న వైఎస్ అవినాష్ రెడ్డి ఇప్పటికే వరుస విజయాలు నమోదు చేశారు. అయితే భవిష్యత్తులో భారతిని బరిలోకి దింపితే ఆ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ స్థానాలపై కూడా పార్టీకి మరింత బలం చేకూరుతుందనే అంచనాలు కొందరు వ్యక్తం చేస్తున్నారు.

## మూగబోయిన ఫైర్ బ్రాండ్స్

2024 ఎన్నికల ఓటమి అనంతరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో రాజకీయం ఊహించని మలుపు తిరిగింది. గతంలో ప్రత్యర్థిపార్టీల నేతలపై నిమిషానికో రీతిలో విరుచుకుపడే ఫైర్ బ్రాండ్ నాయకులు ఆర్.కే. రోజా, కొడాలి నాని, జోగి రమేష్, వల్లభనేని వంశీ వంటి కీలక నేతలు రాజకీయంగా పూర్తిగా మౌనం వహించారు. ఎన్నికలు ముగిసి రెండేళ్లు దాటిపోయినా వీరు పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పాల్గొనకపోవడం, మీడియా ముందుకు రాకపోవడం కేడర్‌లో తీవ్ర నిరాశను నింపుతోంది. ప్రస్తుతం కేవలం పేర్ని నాని, అంబటి రాంబాబు వంటి కొద్దిమంది నాయకులు మాత్రమే మైకుల ముందుకు వచ్చి ప్రత్యర్థులపై ఎదురుదాడి చేస్తున్నారు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నమోదైన వరుస కేసులు, చట్టపరమైన చర్యల భయంతో స్లో అయ్యారు. జోగి రమేష్ పై సిఐడి కేసులు, అగ్రిగోల్డ్ భూ వివాదం, తాజాగా కుటుంబం కేసులు కూడా వచ్చి పడ్డాయి. అలాగే వల్లభనేని వంశీ చాలా రోజులు జైల్లో ఉండి వచ్చారు. కొడాలి నాని అనారోగ్యం, రాజకీయ ఒత్తిళ్ల కారణంగా అసలు గుడివాడలోనే కనిపించడంలేదు. ఐదేళ్ల పాలనలో వ్యక్తిగత దూషణలతో తీవ్ర స్థాయి విమర్శలు చేసిన ఈ నేతలు, ఇప్పుడు అధికార పక్షం కఠినంగా వ్యవహరిస్తుండటంతో చట్టపరమైన చిక్కుల నుంచి తప్పించుకునేందుకు తాత్కాలికంగా రక్షణాత్మక వైఖరి లోకి వెళ్లిపోయారనేది స్పష్టమవుతోంది.మరోవైపు, ప్రతిపక్షంలో ఉన్న ఈ సమయంలో తీవ్రంగా విరుచుకుపడే నాయకులు మీడియా ముందు రాకపోతే పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం రాదనేది పక్కా వాస్తవం. జగన్ మోహన్ రెడ్డి సైతం క్షేత్రస్థాయికి వచ్చి నిరసనలకు పిలుపునిస్తున్నా, దూకుడైన నేతల నాయకత్వం లేకపోవడం వల్ల ఆందోళనలు ఆశించిన స్థాయిలో ప్రభావం చూపలేకపోతున్నాయి. పేర్ని నాని, అంబటి రాంబాబులు ఒంటరి పోరాటం చేస్తున్నప్పటికీ, రాయలసీమ నుంచి రోజా, కృష్ణా జిల్లా నుంచి కొడాలి నాని, వంశీ, జోగి రమేష్ వంటి వారు జతకలిస్తేనే పార్టీ కేడర్‌లో పూర్వ వైభవం, మైలేజ్ లభిస్తాయని వైఎస్సార్సీపీ శ్రేణులు భావిస్తున్నాయి.అయితే, వీళ్లను జగన్ ఎప్పుడు యాక్టివ్ చేస్తారు? లేదా వారే స్వయంగా బయటకు వస్తారా? అనే ప్రశ్నలకు పార్టీ వ్యూహకర్తల నుంచి భిన్నమైన సమాధానాలు వస్తున్నాయి. ఎన్నికలకు ముందు అధికారంలో ఉన్నప్పుడు చేసిన విమర్శల వల్లే తీవ్ర వ్యతిరేకత వచ్చిందని భావిస్తున్న జగన్, ప్రస్తుతానికి కొత్త డెసిషన్ తీసుకునే ముందు కొంత సమయం ఇవ్వాలని భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అంతేకాకుండా, ప్రభుత్వం విధించే చట్టపరమైన సవాళ్లు , కేసుల తీవ్రత కొంత తగ్గిన తర్వాతే లేదా స్థానిక సంస్థల ఎన్నికల సమయానికి వీరిని మళ్లీ ముందువరుసలోకి తెచ్చేలా వ్యూహం రచిస్తున్నారని సమాచారం. అందుకే వారు వారి వారి నియోజకవర్గాల్లో పెద్దగా పార్టీ వ్యవహారాలను పట్టించుకోకపోయినా .. లైట్ తీసుకుంటున్నారని అంటున్నారు.వైఎస్సార్సీపీ తిరిగి పుంజుకోవాలంటే కేవలం జగన్ ఓరల్ ప్రసంగాలు సరిపోవు. క్షేత్రస్థాయిలో కౌంటర్ ఇవ్వగలిగే బలమైన గొంతులు మళ్లీ ప్రజా క్షేత్రంలోకి రావడం అత్యంత అవసరం. ఈ నేతలు తమ వ్యక్తిగత, న్యాయపరమైన సవాళ్లను దాటుకుని ధైర్యంగా ముందుకు వస్తే తప్ప వైఎస్సార్సీపీ కేడర్‌లో కోల్పోయిన ఆత్మవిశ్వాసం తిరిగొచ్చే అవకాశం లేదు. మరి దానికి జగన్ ఏం చేయబోతున్నారో ?

## అమరావతి, మావిగన్‌కు పెద్ద తేడా లేదా ?

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం, రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ ప్రాజెక్టుల పురోగతిపై ఇటీవల నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన కీలక వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త చర్చకు తెరలేపాయి. అమరావతి అంటే కేవలం 29 గ్రామాల సముదాయం మాత్రమే కాదు.. విజయవాడ, గుంటూరు నగరాలతో అనుసంధానమైన సమగ్ర బృహత్ రాజధాని ప్రాంతం అంటూ చంద్రబాబు ఇచ్చిన స్పష్టత, అమరావతి బ్రాండ్‌ను పునర్నిర్మించే వ్యూహాత్మక అడుగుగా కనిపిస్తోంది. విజయవాడ-గుంటూరు-అమరావతిలను కలిపి ఒక మెగా మెట్రోపాలిటన్ రీజియన్‌గా తీర్చిదిద్దడమే ఏపీ భవిష్యత్ ఆర్థిక, సామాజిక దిశను నిర్దేశించే అసలైన మాస్టర్ ప్లాన్ అని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది.ఈ ప్రకటన వెనుక విస్తృతమైన రాజకీయ, నరేటివ్ పోరాటం దాగి ఉంది. గత కొద్దికాలంగా అమరావతి బ్రాండ్ ఇమేజ్‌ను తగ్గించేందుకు ప్రతిపక్ష వైఎస్సార్సీపీ నిరంతరం కౌంటర్ నెరేటివ్‌ను నడుపుతోంది. జగన్ మావిగన్ ప్రతిపాదన తెచ్చారు. మావిగన్‌లో మ అంటే మచిలిపట్నం..మిగతా రెండు విజయవాడ, గుంటూరు. ఇప్పుడు చంద్రబాబు చెప్పిన దాంట్లో మచిలీపట్నం లేదు. మిగతా అంతా సేమ్. మాది విజన్, మీది కేవలం 29 గ్రామాల రియల్ ఎస్టేట్ మోడల్ అని చిత్రీకరించే ప్రయత్నం చేయడం ద్వారా రాజధానిపై ప్రజల్లో గందరగోళం సృష్టించడమే వైఎస్సార్సీపీ ప్రధాన రాజకీయ వ్యూహంగా మారింది. దీనికి చెక్ పెడుతూనే, సాధారణ ప్రజల్లో ఉన్న సంకోచాలను తొలగించేందుకు చంద్రబాబు ఈ త్రివేణీ సంగమం ఫార్ములాను తెరపైకి తెచ్చారు. కేవలం 29 గ్రామాలలోని కోర్ క్యాపిటల్ ఏరియానే రాజధానిగా ప్రచారం కావడం వల్ల రాయలసీమ, ఉత్తరాంధ్ర లేదా పల్నాడు ప్రజల్లో ఇది అందరి రాజధాని కాదు అనే భావన కలిగే ప్రమాదం ఉంది. అందుకే, విజయవాడ, గుంటూరు నగరాల ఆర్థిక వ్యవస్థను, మౌలిక వసతులను అమరావతితో ఐక్యపరిచి, 80 లక్షలకు పైగా జనాభాను కవర్ చేసే ఒక విశ్వనగరంగా డెవలప్ చేస్తామని చెప్పడం ద్వారా ఈ ప్రాజెక్టుకు ప్రాంతీయ ఆమోదాన్ని పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది.రూ.50,999 కోట్ల విలువైన 95 మౌలిక వసతుల ప్రాజెక్టులతో అమరావతిలో పనులు పునఃప్రారంభమైన వేళ, ప్రతినెల కనీసం 7.92 శాతం పురోగతి సాధించాలని చంద్రబాబు క్షేత్రస్థాయి అధికారులకు నిర్దేశించిన గడువు కేవలం నిర్మాణ వేగాన్ని సూచించడమే కాకుండా.. పనులను వేగవంతం చేసి స్పీడ్, క్వాలిటీ, డెలివరీ సూత్రంతో ప్రతిపక్షాల నోళ్లు మూయించాలనే పట్టుదలను ప్రతిబింబిస్తోంది. ప్రతిపక్షాలు ఇది సాధ్యం కాని కల, కేవలం భూముల ప్రకటనలు మాత్రమే అని విమర్శిస్తుండగా, ప్రభుత్వం మాత్రం ఇది అమరావతి విజన్ 2.0 అని గట్టిగా నమ్ముతోంది.మరోవైపు, వైఎస్సార్సీపీ ఈ పరిణామాలను తమకు అనుకూలంగా మార్చుకోవడానికి ప్రయత్నిస్తోంది. జగన్ చెప్పిన మావిగన్ రూట్‌లోకే చంద్రబాబు వస్తున్నారని జగన్ విజనరీ అంటున్నారు. ఇప్పుడు అమరావతి అంటే 29 గ్రామాలు కాదని, విజయవాడ-గుంటూరుతో పాటు మచిలీపట్నాన్ని కూడా కలపాల్సిందే అని వైసీపీ సోషల్ మీడియా విభాగాలు ప్రచారం వేగవంతం చేశాయి. అంటే ఎలా చూసినా అమరావతి, మావిగన్‌కు పెద్ద తేడా లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. సీఆర్డీఏ గ్రామీణ పరిధులను, మచిలీపట్నం పోర్ట్ కనెక్టివిటీని తెరపైకి తెస్తూ.. అమరావతి నిర్మాణంలో జాప్యాన్ని కప్పిపుచ్చుకోవడానికే చంద్రబాబు ఈ కొత్త మెట్రోపాలిటన్ డెఫినిషన్‌ను తెరపైకి తెచ్చారనేది వైసీపీ ప్రధాన ఆరోపణ. రాజధాని అమరావతి ప్రాంతం కేవలం భౌగోళిక నిర్మాణం కాక ఏపీ భవిష్యత్ ఆర్థిక ఇంజిన్ కాబోతుందా లేదా రాజకీయ వివాదాల నిలయంగా మిగిలిపోతుందా అనేది రాబోయే రెండేళ్లలో పనుల పురోగతి , పైనే ఆధారపడి ఉంటుంది.

RNI:APTEL/2023/87729
పెన్ సత్తా
PEN SATTA Telugu Daily
శనివారం 1 ఆగస్టు 2026

## సాగర దౌత్యం!


జూలై చివరి వారంలో ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాలో జరిగిన ఆసియాన్ అనుబంధ విదేశాంగ మంత్రుల సదస్సుల నుంచి భారత విదేశాంగ మంత్రి జైశంకర్ స్వదేశానికి తిరిగి రావడం, భారత విదేశాంగ వ్యూహంలో ఒక ముఖ్యమైన మలుపును సూచిస్తోంది. జూలై 22-23 తేదీల్లో సాగిన పర్యటనలో ఆసియాన్-ఇండియా పోస్ట్-మినిస్టీరియల్ సదస్సు, తూర్పు ఆసియా శిఖరాగ్ర విదేశాంగ మంత్రుల భేటీ, ఆసియాన్ ప్రాంతీయ వేదిక (ఏఆర్ఎఫ్) వంటి అధికారిక కార్యక్రమాలతో పాటు, పక్కదారిలో క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశం, ఇరవైకి పైగా ద్వైపాక్షిక సంభాషణలు చోటుచేసుకున్నాయి. ఈ ఏడాది ఆసియాన్ కూటమి పగ్గాలు చేపట్టిన ఫిలిప్పీన్స్, ప్రాంతీయ శాంతి భద్రతలు, ఆర్థిక సమైక్యతపై దృష్టి పెట్టిన నేపథ్యంలో, ఆసియాన్-ఇండియా సదస్సులో మాట్లాడుతూ ఇంధన, ఆహార, ఆరోగ్య భద్రతలను ఇకపై తేలిగ్గా తీసుకోలేమని జైశంకర్ హెచ్చరించారు. సముద్ర వాణిజ్యంపై అధిక ఆధారపడటం కూడా ఆందోళనకు కారణమవుతుందని, అంతర్జాతీయ నియమావళిని గౌరవించడం అనివార్యమన్నారు. 2026ను ఆసియాన్-ఇండియా సముద్ర సహకార సంవత్సరంగా ప్రకటించడం, భవిష్యత్తును మరింత సురక్షితంగా తీర్చిదిద్దుకోవడానికి తగిన సందర్భంగా అభివర్ణించారు. వాణిజ్యం, పెట్టుబడులు, నైపుణ్యాల ప్రసారం, సాంకేతికత, డిజిటల్, కృత్రిమ మేధ, హరిత సుస్థిరత, అనుసంధానత వంటి రంగాలు నేటి భారత్-ఆసియాన్ ఎజెండాలో భాగమని వివరించారు. ప్రస్తుత ప్రపంచం అత్యంత అస్థిర దశలో ఉందని అభిప్రాయపడిన జైశంకర్, భారత్-ఆసియాన్ కలిసి రెండు బిలియన్ల జనాభాకు ప్రాతినిధ్యం వహిస్తున్నాయని, ఈ మార్పుకాలంలో సురక్షితంగా ముందుకు సాగాలంటే కలిసి నడవడమే మార్గమని పిలుపునిచ్చారు. ఆసియాన్ కేంద్రీకృత వ్యవస్థలు ఇప్పటికీ ప్రాంతీయ శక్తులు ఏటా సమావేశమయ్యే కీలక దౌత్య వేదికలుగా ఉన్నాయని ఈ సదస్సులు మరోసారి రుజువు చేశాయి. అక్టోబర్‌లో జరగనున్న నేతల శిఖరాగ్ర సదస్సుకు ఈ మంత్రుల స్థాయి భేటీలు పునాది. స్పష్టంగా చెప్పాలంటే, భారత్ ఇకపై ఆసియాన్-ప్లస్ సమావేశాలను ఒక ప్రాంతీయ కూటమితో పరిమిత అనుబంధంగా చూడటం లేదు. బదులుగా, ఇండో-పసిఫిక్ వ్యూహానికి కీలక దౌత్య మూలస్తంభంగా మారుతున్నాయి.

ఈ సదస్సులనుంచి అనేక కీలక పోకడలు వెలుగులోకి వచ్చాయి. మొదటిది స్వేచ్ఛాయుత, బహిరంగ, నియమాధారిత ఇండో-పసిఫిక్‌కు ఆసియాన్‌ను కేంద్రంగా ఉంచుతూనే, ఆ వేదికలను ఇండో-పసిఫిక్ ఎజెండా విస్తరణకు వినియోగించడం. వ్యూహాత్మక పోటీలు పెరుగుతున్నా, ఇండో-పసిఫిక్‌ను కేవలం భద్రతా అంశంగా చూపకుండా, సముద్ర భద్రత, స్థితిస్థాపక సరఫరా వ్యవస్థలతో ముడిపెట్టడం భారత్ వ్యూహం. రెండోది -సంప్రదాయ వాణిజ్య దౌత్యానికి బదులు ఆర్థిక భద్రతపై పెరుగుతున్న ప్రాధాన్యత. విశ్వసనీయ సరఫరా వ్యవస్థలు, కీలక సాంకేతికతలు, ఆర్థిక భద్రత వంటివి పాత తరహా సుంకాల చర్చలను వెనక్కి నెడుతున్నాయి. జపాన్, ఆస్ట్రేలియా, యూరోపియన్ యూనియన్, క్వాడ్‌తో ఇప్పటికే కుదిరిన ఒప్పందాల్లో ఈ ధోరణి కనిపించగా, ఇప్పుడిది ఆసియాన్‌కూ విస్తరించింది. మూడోది -సముద్ర భద్రతకు లభించిన అధిక ప్రాధాన్యత. నౌకాయాన స్వేచ్ఛ, సురక్షిత సముద్ర మార్గాలకు తన మద్దతును భారత్ మరోసారి స్పష్టం చేసింది. దక్షిణ చైనా సముద్రానికి పరిమితమైన ఈ అంశాన్ని, ఎర్ర సముద్రంలో ఇటీవల వాణిజ్య నౌకలపై జరిగిన దాడుల నేపథ్యంలో మరింత తీవ్రంగా లేవనెత్తడం గమనార్హం. దీంతో సముద్ర భద్రతను ప్రపంచ వాణిజ్యం, ఇంధన సరఫరాకు అవసరమైన మౌలిక అంశంగా చూడటం మొదలైంది. నాలుగోది -ఉగ్రవాద వ్యతిరేక పోరాటాన్ని ప్రాంతీయ భద్రతలో విడదీయరాని భాగంగా కొనసాగించడం. ఏఆర్ఎఫ్ వేదికపై, తీవ్రవాద నెట్‌వర్క్‌ల ఆర్థిక వనరులను దెబ్బతీసేందుకు కఠిన అంతర్జాతీయ చర్యలు అవసరమని జైశంకర్ కోరారు. ఈ సందర్భంగా పాకిస్తాన్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్, పరిష్కారం కాని జమ్మూ కశ్మీర్ అంశాన్ని దక్షిణాసియా అస్థిరతకు మూల కారణంగా అభివర్ణిస్తూ, ఐరాస తీర్మానాల ప్రకారం పరిష్కరించాలని కోరారు. సింధు జలాల ఒప్పందం చట్టబద్ధంగా చెల్లుబాటులో ఉందని, చర్చలే మార్గమని వాదించారు. దీనిపై భారత విదేశాంగ శాఖ తీవ్రంగా స్పందిస్తూ, బహుళపక్ష వేదికను దుర్వినియోగం చేసి తన సొంత సరిహద్దు ఉగ్రవాద చరిత్రనుంచి దృష్టి మళ్లించే ఎత్తుగడ ఇదని పాకిస్తాన్‌పై ఆరోపించింది. కశ్మీర్ దేశంలో విడదీయరాని భాగమని, పాకిస్తాన్ సరిహద్దు ఉగ్రవాదానికి మద్దతును విరమించే వరకు సింధు జలాల ఒప్పందం నిలిపివేత తప్పదని తేల్చిచెప్పింది.

ఐదో పోకడ -భారత్ కొనసాగిస్తున్న వ్యూహాత్మక బహుముఖ అనుసంధాన విధానం, విస్తృత ద్వైపాక్షిక సమావేశాల్లో ప్రస్ఫుటమైంది. ఆసియాన్-భారత్ మైత్రీ ఒడంబడిక 50వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన ఈ సదస్సుల్లో, క్వాడ్ భాగస్వాములైన ఆస్ట్రేలియా, జపాన్, అమెరికాతో పాటు చైనా, రష్యా, యూరోపియన్ యూనియన్, బ్రిటన్, నెదర్లాండ్స్, న్యూజిలాండ్, ఒమన్‌వంటి పలు దేశాల మంత్రులతో జైశంకర్ చర్చలు జరిపారు. ఈ భేటీ వైవిధ్యమే, క్వాడ్ సమావేశంలో పాలుపంచుకుంటూనే రష్యా, చైనాలతో సంభాషణ కొనసాగించే భారత్ దౌత్య నైపుణ్యాన్ని మరోసారి రుజువు చేసింది. ఈ రెండు దేశాలు రానున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు కోసం భారత్‌కు రానున్నాయి. మొత్తంగా చూస్తే, మనీలా సదస్సులు భారత్ కేవలం సమతుల్య శక్తిగాకాకుండా, ప్రాంతీయ ఎజెండా రూపకల్పనలో భాగస్వామిగా ఎదిగిన తీరును ప్రతిబింబించాయి. అంటే, సముద్ర సహకారం, స్థితిస్థాపక సరఫరా వ్యవస్థలు, మానవతా సహాయం, డిజిటల్ అనుసంధానత, ఆరోగ్య భద్రత, ఉగ్రవాద వ్యతిరేక పోరాటంవంటి ప్రాంతీయ ప్రజా ప్రయోజనాలకు దోహదపడే దేశంగా భారత్‌ను జైశంకర్ ప్రసంగాలు నిలబెట్టాయి. భారత దౌత్యాన్ని చైనా లేదా అమెరికాకు ప్రతిస్పందనగా చిత్రీకరించే ధోరణి కనిపించలేదు; బదులుగా మొత్తం ఇండో-పసిఫిక్‌ను బలోపేతం చేసే ఆచరణాత్మక సహకారంపైనే దృష్టి కేంద్రీకృతమైంది. 2023లో జీ-20 అధ్యక్ష బాధ్యతలనుంచి కనబరుస్తున్న దౌత్య విశ్వాసం ఈ సదస్సుల్లో స్పష్టంగా ప్రతిఫలించాయి. భద్రత, ఆర్థిక వ్యవస్థ, సాంకేతికత, సముద్ర సహకారం పరస్పరం లోతుగా అల్లుకుపోయాయనే గుర్తింపే ఈ మొత్తం సదస్సుల్లో ప్రధాన సూత్రం. ఫిలిప్పీన్స్‌తోపాటు యావత్ ఆసియాన్, భారత్ యాక్ట్ ఈస్ట్ విధానంలో కీలక స్థానాన్ని కొనసాగిస్తూ, ఇండో-పసిఫిక్ వ్యూహానికి మరింత పదును పెట్టడంలో దోహదపడుతున్నాయి.

## సంపాదకీయం

### పనికొచ్చే పలుకు



## ఆత్మగౌరవం.. అసలైన అలంకారం

మాట్లాడే తీరు, వేసుకునే దుస్తులు, నడుచుకునే పద్ధతిలోనే మనమేంటో తెలుస్తుంది, కనిపిస్తుంది. మిమ్మల్ని మీరు గౌరవించుకుంటే.. ఇతరులు మిమ్మల్ని చూసే విధానం, నడుచుకునే తీరు ఎంతలా మారుతుందో చూసి మీరే ఆశ్చర్యపోతారు. నిజానికి -మనస్తత్వశాస్త్రంలో లోతైన సత్యమిది. మనం మన గురించి ఎలా భావిస్తామో.. అదే శరీర భాషలో, స్వరంలో, కంటిచూపులో ప్రతిఫలిస్తుంది. లోలోపల తనను తాను చిన్నచూపు చూసుకునే వ్యక్తి, తెలియకుండానే వంగిన భుజాలతో, తడబడే మాటలతో, తప్పించుకునే చూపుతో నడుస్తాడు. దీనికి విరుద్ధంగా, తనపై తనకు నమ్మకమున్న వ్యక్తి ఏమాత్రం గొప్పలు చెప్పుకోకున్నా.. అతని ప్రతి కదలికలోనూ నిబ్బరం కనిపిస్తుంది. ఇతరులు దీన్ని మాటల్లో వర్ణించలేకపోయినా, సహజంగానే గుర్తిస్తారు.

జీవితంలో మనం ఎదుర్కొనే అత్యధిక సంబంధాలు, అవకాశాలు, గౌరవం.. ఇవన్నీ మనం ఇతరులకు ఎలా ప్రవర్తించమని 'నేర్పిస్తామో' దానిపైనే ఆధారపడి ఉంటాయి. మీరు మీ మాటకు విలువివ్వకపోతే, ఇతరులు కూడా దానికి విలువ ఇవ్వరు. మీరు మీ సమయాన్ని వృథా చేసుకుంటే, ఇతరులు కూడా మీ సమయాన్ని లెక్క చేయరు. మీరు మీ అభిప్రాయాలను తక్కువ చేసి చెప్పుకుంటే, సమావేశాల్లో మీ మాటను ఎవరూ పట్టించుకోరు. ఇది క్రూరమైన నియమంలా అనిపించినా, ఇదే ప్రపంచం పనిచేసే విధానం.

ఆత్మగౌరవం అంటే అహంకారం కాదు. అది తనను తాను తక్కువ చేసుకోకుండా, తన విలువను గుర్తించడం. ఉదయం లేచినప్పుడు అద్దంలో చూసుకుని 'నేను సరిపోను' అనుకునే బదులు, 'నేను ప్రయత్నిస్తున్నాను, అదే చాలు' అని అనుకోవడమే మొదటి అడుగు. దుస్తులు ఖరీదైనవి కానక్కర్లేదు, కానీ శుభ్రంగా, జాగ్రత్తగా ధరించడంలో ఒక సందేశం ఉంటుంది, 'నేను నా గురించి పట్టించుకుంటున్నాను' అని. మాట్లాడే తీరులో వినయం ఉండాలి, బలహీనత కాదు. నడకలో తొందరపాటు అక్కర్లేదు, స్థిరమైన, ఆత్మవిశ్వాసం ఉండాలి.

ఆత్మగౌరవాన్ని పెంచుకోవడానికి పెద్ద మార్పులు అవసరం లేదు. చిన్న చిన్న అలవాట్లే ఇందుకు పునాది. ప్రతిరోజూ మీరు మీకిచ్చిన మాటను నిలబెట్టుకోవడం, ఇతరులతో పోల్చుకోవడం మానేయడం, మీ శారీరక ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకపోవడం, 'లేదు' అని చెప్పాల్సిన చోట స్పష్టంగా చెప్పగలగడం -ఇవన్నీ నెమ్మదిగా మీలో కొత్త వ్యక్తిత్వాన్ని నిర్మిస్తాయి.

ప్రముఖ అమెరికన్ రచయిత్రి ఎలినార్ రూజ్‌వెల్ట్ ఏమంటారో తెలుసా.. "మన అనుమతి లేకుండా మిమ్మల్ని ఎవరూ తక్కువ చేయలేరు" అని. అంటే, ఇతరుల అవమానాలు, విమర్శలు మనల్ని బాధించేది మనం వాటికి లోపల అనుమతి ఇచ్చినప్పుడే. మనం మనల్ని గౌరవించుకుంటే, బయటి మాటలు మన మనసును కదిలించలేవు.

జీవితంలో నిజమైన మార్పు బయటి నుంచి రాదు.. అది లోపల్నుంచే మొదలవుతుంది. మిమ్మల్ని మీరు ఎలా చూసుకుంటారో, ప్రపంచం కూడా అలాగే మిమ్మల్ని చూస్తుంది. కాబట్టి ఈరోజు నుంచే మొదలుపెట్టండి. మీ మాటకు విలువ ఇవ్వండి. మీ సమయాన్ని గౌరవించండి. మీ శరీరాన్ని జాగ్రత్తగా చూసుకోండి. ఎందుకంటే మీరు మీ గురించి నమ్మిన క్షణమే, ప్రపంచం కూడా మిమ్మల్ని నమ్మడం మొదలుపెడుతుంది.

# ఆకాశపు అంచున.. అభివృద్ధి రెక్క

ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల సాకారమవుతోంది. అల్లూరి సీతారామ రాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఆగస్టు 1న ప్రధాని నరేంద్ర మోదీ జాతికి అంకితం చేయనున్నారు. కనిపించే ఈ కాంక్రీట్ కట్టడమే.. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల ప్రజల ఆకాంక్షలకు నిలువెత్తు సాక్ష్యం. రూ.4,727 కోట్ల భారీ వ్యయంతో, 2,703 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన విమానాశ్రయం విజయనగరం జిల్లా భోగాపురం వద్ద అందుబాటులోకి వచ్చింది. 3,800 మీటర్ల రన్‌వేతో, 78,000 చదరపు మీటర్ల టెర్మినల్ భవనంతో నిర్మించిన ఎయిర్‌పోర్ట్.. "ఉత్తరాంధ్రకు మణిహారం" అన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు అభివర్ణన. విశేషమేమిటంటే, బంగాళాఖాత సముద్ర వారసత్వానికి ప్రతీకగా ఎగిరే చేప ఆకారంలో టెర్మినల్ ఆర్కిటెక్చర్‌ను రూపొందించడం. ఇది ప్రాజెక్టుకున్న సాంస్కృతిక విలువను చాటేదే. ప్రధాని హాజరవుతున్న ప్రారంభోత్సవ ఏర్పాట్లను ఐటీ, విద్యా మంత్రి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. "ఉత్తరాంధ్రలోని ఐదు జిల్లాలనుంచి సుమారు 3 లక్షలమంది ప్రజలు ప్రారంభోత్సవానికి తరలిరానున్నారు. అందుకు అనుగుణంగా ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేశాం. ఇదొక విమానాశ్రయమే అయినా.. ఇదే ఉత్తరాంధ్రకు కొత్త రెక్కలు తొడిగే చారిత్రక ఘట్టం" అన్నారు.

ఈ కల నెరవేరడం వెనుక సుదీర్ఘ ప్రయాణముంది. రాష్ట్ర విభజన తరువాత సీఎంగా బాధ్యతలు చేపట్టిన నారా చంద్రబాబు దూరదృష్టితో 2015లోనే భోగాపురం విమానాశ్రయ నిర్మాణానికి బీజం వేశారు. జీవో నెం.63 జారీ చేసి ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేసి, సైట్ గుర్తింపునుంచి పర్యావరణ అనుమతుల వరకు వేగంగా అడుగులేశారు. 2016లో జీవో నెం.64 ద్వారా రైతులకు న్యాయమైన పరిహారం అందించి, ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా సుమారు 2,502 ఎకరాల భూసమీకరణ పూర్తి చేయడం చారిత్రాత్మక విజయంగా చెప్పుకోవచ్చు. చివరికి 2019 ఫిబ్రవరి 14న చంద్రబాబు స్వయంగా భూమి పూజ చేసి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అయితే, ఆ వెంటనే జరిగిన ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావడంతో ప్రాజెక్టు ప్రాధాన్యత పక్కనపడింది. అంతేకాక 500 ఎకరాల భూమిని తగ్గించి ఉత్తరాంధ్ర ఆశలపై నీళ్లు చల్లారు. ఐదేళ్ల నిర్లక్ష్యం తర్వాత ఎన్నికలు సమీపిస్తుండగా హడావిడిగా 2023 మే 3న మరోసారి భూమి పూజ చేసి మమ అనిపించారు. నిధుల కేటాయింపులోనూ ఈ వ్యత్యాసం స్పష్టంగా కనిపిస్తుంది: 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం రూ.750 కోట్లు ఖర్చు చేయగా, 2019-24 మధ్య వైసీపీ హయాంలో కేవలం రూ.203 కోట్లు మాత్రమే వెచ్చించారు. ఇది ఆ ప్రభుత్వ చిత్తశుద్ధిని బట్టబయలు చేసేదే. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కేంద్రం సహకారంతో నిర్మాణ పనులు వేగం పుంజుకున్నాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా పలుమార్లు నిర్మాణ పనులపై ఉన్నతస్థాయి సమీక్షలు నిర్వహించి, విమానాశ్రయంతో ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు వచ్చాయని ధైర్యం చెప్పారు. ప్రతిష్టాత్మక ప్రాజెక్టు కనుక.. మంత్రి నారా లోకేష్ సైతం క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించి, ప్రధాని మోదీకి ఘన స్వాగతం పలుకుతూ సుమారు 13 వేలమంది కళాకారులతో దేశంలోనే అతిపెద్ద థింసా నృత్య ప్రదర్శనకు ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది జనవరి 4న ఎయిర్‌బస్ ఏ320 విమానంతో విజయవంతంగా ట్రయల్ రన్ నిర్వహించడం ఈ ప్రాజెక్టు తుది దశకు చేరుకుందనడానికి నిదర్శనం. గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు దాతృత్వంగా 150 ఎకరాల భూమిని అందించగా, జీఎంఆర్, మాన్సాస్ సంస్థలు సంయుక్తంగా ఏవియేషన్, ఏరోస్పేస్, డిఫెన్స్ ఎడ్యుకేషన్ సిటీని నిర్మిస్తుండటం ఈ ప్రాంతానికి మరో వరం. ఈ మొత్తం ప్రయాణంలో అత్యంత బాధాకరమైన అంశమేమిటంటే, 2014-19 మధ్య ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి భూములిచ్చిన రైతుల వద్దకెళ్లి "ఎర్రబస్సు రాని ఊరికి ఎయిర్ బస్సు అవసరమా'?" అని హేళనగా మాట్లాడి ఉత్తరాంధ్రుల మనోభావాలను దెబ్బతీయడం. అధికారంలోకి వచ్చాక నాలుగేళ్లు ఈవైపు కన్నెత్తి చూడకుండా, ఎన్నికల వ్యూహంలో భాగంగా మాత్రమే హడావిడి చేయడం, పైగా 500 ఎకరాలను రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం సొంత నాయకులకు అప్పగించడం ఈ ప్రాజెక్టుపై ఆ ప్రభుత్వ చిత్తశుద్ధి లేమిని మరింత స్పష్టం చేస్తుంది.

ఇన్ని అవాంతరాలను దాటుకుని నేడు వాస్తవరూపం దాల్చిన ఈ విమానాశ్రయం ఉత్తరాంధ్ర భవితకు నిజమైన గేమ్‌ఛేంజర్‌గా నిలవనుంది. ఇది కేవలం ప్రయాణానికే కాకుండా, ఒక కీలకమైన లాజిస్టిక్స్ కేంద్రంగా మారి ప్రపంచవ్యాప్త కనెక్టివిటీని అందిస్తుందని, తద్వారా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. భోగాపురం విమానాశ్రయం వద్ద జరిగే ప్రారంభోత్సవానికి దాదాపు 200 మంది విద్యార్థులు కూచిపూడి నృత్యంతో ప్రధాని మోదీకి ఘన స్వాగతం పలకనున్నారు అనే విషయం ఈ కార్యక్రమానికి సాంస్కృతిక శోభను తీసుకురానుంది. ప్రధాని విమానాశ్రయ ప్రారంభోత్సవంతోపాటు శిలాఫలకాల ఆవిష్కరణ, పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, భారీ బహిరంగ సభలో ప్రసంగించనున్నారు అనే అంశం ఈ పర్యటనకున్న ప్రాధాన్యతను తెలియజేస్తుంది. మంత్రి నారా లోకేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, కూటమి నాయకులంతా సమన్వయంతో పనిచేసి ప్రధాని బహిరంగ సభను దిగ్విజయం చేయాలని కోరడం, ఈ కార్యక్రమం పట్ల ప్రభుత్వానికున్న నిబద్ధతను తెలియజేస్తుంది. విశాఖ నగరానికి 45 కి.మీ., విజయనగరానికి కేవలం 20 కి.మీ దూరంలో, కలకత్తా-చెన్నై జాతీయ రహదారి (ఎన్‌హెచ్-16)కి, తీర ప్రాంతానికి సమీపంలో ఉన్న ఈ విమానాశ్రయం ఉత్తరాంధ్ర రూపురేఖలను సమూలంగా మార్చనుంది. విశాఖనుంచి శ్రీకాకుళం వరకు ఎకో సిస్టమ్ అభివృద్ధి చెంది పెద్దఎత్తున రెస్టారెంట్లు, హోటళ్లు వెలుస్తాయి. తాపీలు, పలుగు, గడ్డపారతో పక్క రాష్ట్రాలకు వలస వెళ్లే కూలీలకు ఇక్కడే పని దొరుకుతుంది. భూముల ధరలకు రెక్కలు వచ్చి రైతుల ఆశలు చిగురిస్తాయి. పెట్టుబడిదారుల దృష్టి ఈ ప్రాంతంపై పడి ఐటీ పార్కులు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, డేటా సెంటర్లతో విశాఖ కేంద్రంగా ఇప్పటికే మారుతున్న ముఖచిత్రం మరింత వేగం పుంజుకుంటుంది. దీంతో యువతకు స్థానికంగానే ఉపాధి లభించి, వలసలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది. మొత్తంగా చూస్తే, రాజకీయ ఆటుపోట్ల మధ్య ఒక దశాబ్దానికి పైగా సాగిన ఈ ప్రయాణం, చివరికి ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షలను ఆకాశమెత్తుకు తీసుకెళ్లే ఒక చిరకాల స్వప్న సాకారంగా నిలవనుంది. ■



### ప్రాజెక్టు గణాంకాలు

| | |
|---|---|
| నిర్మాణ వ్యయం | రూ. 4,727 కోట్లు |
| భూ విస్తీర్ణం | 2,703 ఎకరాలు |
| రన్‌వే పొడవు | 3,800 మీటర్లు |
| విశాఖకు దూరం | 45 కి.మీ. |
| విజయనగరానికి దూరం | 20 కి.మీ. |
| ప్రారంభోత్సవం | ఆగస్టు 1, 2026, ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా |



గాలిని ఆపలేం, కానీ తెరచాపను తిప్పగలం! వర్షాన్ని ఆపలేం, కానీ గొడుగును పట్టుకోగలం. జరిగిపోయిన కాలాన్ని తిరిగి పిలవలేం, కానీ ఈ క్షణాన్ని అందంగా మలుచుకోగలం. అధిగమించలేని అడ్డంకి ఎదురైనపుడు.. దాని చుట్టూ కొత్త దారి వెతకగలగాలి. అన్ని సమయాల్లోనూ పరిస్థితుల్ని మార్చలేం.. అలాంటప్పుడు దృక్పథం మార్చుకోవడమే పరిణతి చెందడం. సో, మార్చలేని వాటిపై శక్తిని, సమయాన్ని వృథా చేయకుండా.. నియంత్రించగలిగే వాటిపైనే దృష్టి పెడితే.. జీవితం చాలా ఈజీ అవుతుంది. శక్తిని సరైన దిశలో ప్రయోగించడమే నిజమైన పురోగతి.

-మహాదేవ

### వింతల్లో వింతలు

## అందమైన అనుకరణ



మనుషుల ముఖకవళికలను అచ్చుగుద్దినట్టు అనుకరించే ఓ రోబో తల ప్రస్తుతం చైనాలో చర్చనీయాంశంగా మారింది. కొలంబియా యూనివర్సిటీలో శిక్షణ పొందిన యూహాంగ్ హూ స్థాపించిన 'ఏహెడ్‌ఫామ్' అనే స్టార్టప్, మనిషి-యంత్రం మధ్య అంతరాన్ని చెరిపేయాలనే లక్ష్యంతో 'ఆరిజిన్ ఎం1' పేరుతో ఈ రోబో తలను రూపొందించింది. కనుబొమ్మలు ముడించడం, చిరునవ్వు, రెప్పపాటు వంటి సూక్ష్మ కదలికలను ఇది అద్భుతంగా అనుకరిస్తుంది. చర్మం లోపల 25 నుంచి 42 అతిచిన్న మోటార్లు ఈ కదలికలను నియంత్రిస్తాయి. కంటిపాపల్లో దాగిన కెమెరాలు, మైక్రోఫోన్‌లు, స్పీకర్లు దీనికి చూసే, వినే, మాట్లాడే సామర్థ్యాన్ని ఇస్తాయి. దీని ధర ఏకంగా 150,000 డాలర్లు. త్వరలో దీన్ని లార్జ్ లాంగ్వేజ్ మోడళ్లతో అనుసంధానించే పనిలో ఉన్నారు.

# చీఫ్ సెలెక్టర్ రేసులో అశ్విన్..

# వరల్డ్‌కప్ ముందే బాధ్యతలు చేపట్టేనా!

వచ్చే ఏడాది వన్డే ప్రపంచకప్ కంటే ముందు చీఫ్ సెలెక్టర్‌గా సేవలందిస్తున్న అజిత్ అగార్కర్ పదవీకాలం ముగియనుంది. సెప్టెంబర్‌తో అగార్కర్ కాలపరిమితి పూర్తి కానున్నందున తదుపరి ప్రధాన సెలెక్టర్ ఎవరు? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ నేపథ్యంలో అశావహులు చాలామందే ఉన్నప్పటికీ మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ రేసులో అందరికంటే ముందున్నాడనే కథనాలు వస్తున్నాయి. బీసీసీఐ కూడా అగార్కర్ స్థానంలో మాజీ ఆఫ్ స్పిన్నరైన యశ్‌కు బాధ్యతలు అప్పగించనుందనే వార్తలు నెట్టింట వైరలవుతున్నాయి. సీనియర్లను పక్కన పెట్టేసి.. కుర్రాళ్లకు పెద్దపీట వేయడంతో పాటు స్క్వాడ్ ఎంపిక కూడా అస్సలు బాగుండడం లేదనే ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్. ఇటీవల ఐర్లాండ్, ఇంగ్లండ్ గడ్డపై టీ20 సిరీస్ ఓటమితో హెడ్‌కోచ్ గౌతం గంభీర్, ప్రధాన సెలెక్టర్ అగార్కర్ పనితీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. దాంతో, పదవీకాలం ముగింపు దశలో ఉన్న గవార్కర్‌ను పొడిగిస్తారా? లేదా? అనేదానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఇదిలా ఉండగా.. అప్పుడే అగార్కర్ వారసుడు ఎవరు? అనే చర్చ మొదలైంది. ఎందుకంటే.. మరో నెల రోజుల్లో(సెప్టెంబర్) చీఫ్ సెలెక్టర్‌గా అగార్కర్ పదవీకాలం ముగియనుంది. దాంతో, కాబోయే ప్రధాన సెలెక్టర్ ఎవరు? పోటీలో ఎవరెవరు ఉన్నారు? అనేది ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది.




అగార్కర్ అనంతరం మాజీ ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్ ప్రధాన సెలెక్టర్ పదవిని చేపట్టే అవకాశముందనే వార్తలు వినిపిస్తున్నాయి. వచ్చే వన్డే ప్రపంచకప్ 2027 ముందే అశ్విన్ నియామకం జరుగుతుందని ఆన్‌లైన్‌లో కథనాలు వస్తున్నాయి. దాంతో.. ఒక్కసారిగా అశ్విన్ ఎక్స్‌లో ట్రెండ్ అవుతున్నాడు. రిటైర్మెంట్ అనంతరం సొంత యూట్యూబ్ ఛానెల్లో క్రికెట్ విశ్లేషణలు చేస్తున్న స్పిన్ దిగ్గజం మాత్రం ఈ వైరల్ వార్తలపై స్పందించలేదు. బీసీసీఐ సైతం అగార్కర్ మార్పుపై ఎలాంటి ప్రకటన ఇంకా చేయలేదు.

## భారత్‌కు తొలిసారి విచ్చేస్తున్న బ్రెజిల్..

## కోల్‌కతాలో ఫ్రెండ్లీ మ్యాచ్..!



సాకర్ అభిమానులకు గుడ్‌న్యూస్. ఊహించినట్టుగానే బ్రెజిల్ ఫుట్‌బాల్ జట్టు భారత పర్యటన ఖరారైంది. ఆ దేశ సీనియర్ టీమ్ మొట్టమొదటిసారి ఇండియాకు రానుంది. ఫుట్‌బాల్‌ను అమితంగా ఇష్టపడే కోల్‌కతావాసులను అలరించేందుకు సాల్ట్ లేక్ స్టేడియంలో ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడనుంది బ్రెజిల్ జట్టు. అక్టోబర్‌లో బ్లూ టైగర్స్‌తో ఈ మ్యాచ్ విషయాన్ని శుక్రవారం బ్రెజిలియన్ ఫుట్‌బాల్ సమాఖ్య అధికారికంగా వెల్లడించింది. ఫిఫా వరల్డ్‌కప్ జోష్ ముగిసినా.. భారత్‌లో మళ్లీ ఫుట్‌బాల్ సందడి మొదలవ్వనుంది. మేటి జట్లలో ఒకటైన బ్రెజిల్ అక్టోబర్‌లో ఇండియాకు వస్తోంది. భారత జట్టుతో మ్యాచ్ కోసం ఆ దేశ సీనియర్ జట్టు రావడం ఖరారైందని బ్రెజిలియన్ ఫుట్‌బాల్ సమాఖ్య వెల్లడించింది.

ఢీకొట్టనుంది. 'ది గోట్ ఇండియా టూర్' పర్యటనలో లియోనల్ మెస్సీ బృందం అభిమానులతో మమేకమైన సాల్ట్ లేక్ మైదానంలో ఈ మ్యాచ్ జరుగనుంది. 'బ్రెజిల్ జాతీయ జట్టు షెడ్యూల్ కొనసాగుతోంది. ఆస్ట్రేలియాతో ఫ్రెండ్లీ మ్యాచ్ అనంతరం మా తర్వాతి అడుగు భారత్‌లో. మా ఫుట్‌బాల్ చరిత్రలో అదొక మరపురాని అధ్యాయం కానుంది. అక్టోబర్ 3వ తేదీన భారత గడ్డపై బ్రెజిల్ టీమ్ మొట్టమొదటి మ్యాచ్ ఆడనుంది. ఇందుకు కోల్‌కతాలోని సాల్ట్ లేక్ స్టేడియం వేదిక కానుంది. ఏళ్ల తరబడి బ్రెజిల్ ఫుట్‌బాల్ జట్టుకు భారీగా అభిమానులున్న కోల్‌కతాలో ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడడం చాలా ప్రత్యేకం కానుంది. ఈ పర్యటన కోసం మేము ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నాం. మిమ్మల్ని కోల్‌కతాలో కలుస్తాం' అని సీబీఎఫ్ ఒక ప్రకటనలో పేర్కొంది. నెయ్‌మర్ సారథ్యంలోని బ్రెజిల్ ఫిఫా వరల్డ్‌కప్ 2026లో నాకౌట్ దశలోనే వెనుదిరిగిన విషయం తెలిసిందే.

స్పోర్ట్స్

## శతక్కొట్టిన లంక బ్యాటర్..

## చిత్తుగా ఓడిన పాకిస్తాన్




సొంతగడ్డపై శ్రీలంక మహిళల జట్టు గర్జించింది. దంబుల్లా వేదికగా జరిగిన తొలి టీ20లో శ్రీలంక ఓపెనర్ ఇమేషా దులాని (64 బంతుల్లో 101 నాటౌట్) అజేయ సెంచరీ చేయడంతో పాకిస్తాన్‌పై ఆరు వికెట్ల తేడాతో విజయాన్ని అందుకుంది. ఇమేషాకు తోడుగా కెప్టెన్ చమేరి ఆటపట్టు (22 బంతుల్లో 39) రాణించడంతో పాక్ విధించిన 177 పరుగుల లక్ష్యాన్ని 19 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. పాక్ బౌలర్లలో నష్రా సంధు 2 వికెట్లు తీసింది. కాగా తన టీ20 కెరీర్‌లో తొలి సెంచరీ సాధించి ఇమేషా దులాని లంక తరఫున టీ20 క్రికెట్‌లో సెంచరీ సాధించిన రెండో మహిళా క్రికెటర్‌గా నిలిచింది. ఇంతకముందు 2024లో మలేషియాతో జరిగిన మ్యాచ్‌లో చమేరి ఆటపట్టు (119 నాటౌట్) లంక తరఫున శతక్కొట్టిన తొలి వుమెన్ బ్యాటర్‌గా నిలిచింది. సమరవిక్రమ (86 నాటౌట్, 2024లో ఐర్లాండ్‌పై) మూడో స్థానంలో ఉంది. అంతకముందు తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ వుమెన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 176 పరుగులు చేసింది. ఓపెనర్లు షావాల్ జుల్ఫికర్ (41 బంతుల్లో 63) అర్ధసెంచరీ చేయగా, మునీబా అలీ (24 బంతుల్లో 42) రాణించింది. ఎమన్ నసీర్ (21), అయేషా జఫర్ (17) పర్వాలేదనిపించారు. లంక బౌలర్లలో కవిషా దిల్హరి 2 వికెట్లు తీయగా, కాయా కవింది, సుగందిక, చమోడి ప్రబోద తలా ఒక వికెట్ తీశారు. ఇరుజట్ల మధ్య రెండో టీ20 మ్యాచ్ ఆదివారం జరగనుంది.



అద్భుతమైన సంప్రదాయ దుస్తుల్లో ప్రజ్ఞా నాగ్రా హుందాతనం ఉట్టిపడుతోంది

# గురూజీ పాన్ ఇండియా సినిమాకు 'అ'!



త్రివిక్రమ్ సెంటిమెంట్లకు ఎంత ప్రాధాన్యత ఇస్తారో చెప్పనవసరం లేదు. ఆయన తెరకెక్కించే ప్రతి సినిమా టైటిల్ .. ప్రచార విషయాల్లో కొన్ని సెంటిమెంట్లు బలంగా పాతుకుపోయి ఉంటాయి. ముఖ్యంగా ఆయన సినిమాలలో -అ- అక్షరంతో మొదలయ్యే టైటిల్స్‌కు ఉండే క్రేజే వేరు. -అతడు-, -అత్తారింటికి దారేది-, -అరవింద సమేత వీర రాఘవ-, -అల వైకుంఠపురములో-, -అఆ- వంటి పలు విజయవంతమైన చిత్రాలు 'అ' అక్షరంతోనే ప్రారంభమై బాక్సాఫీస్ వద్ద ఘన విజయాలను సాధించాయి. ఈ నేపథ్యంలోనే త్రివిక్రమ్ దర్శకత్వంలో యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కనున్న పాన్-ఇండియా చిత్రంపై పరిశ్రమలో చర్చ జరుగుతోంది.

ఎన్టీఆర్‌తో ఆయన చేయబోయే ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌కు కూడా సెంటిమెంట్ ప్రకారం -అ- అక్షరంతో కూడిన టైటిల్ పెడతారా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. సాధారణ సినిమాలే కాకుండా ?భారీ బడ్జెట్ తో తెరకెక్కే పాన్-ఇండియా స్థాయి చిత్రాలకు కూడా ఈ సెంటిమెంట్లు వర్తిస్తాయా? అనే కోణంలో ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

ఇప్పటికే సోషల్ మీడియాలో .. సినీ వర్గాలలో సినిమా టైటిల్‌కు సంబంధించి రకరకాల పేర్లు ప్రచారంలోకి వస్తున్నాయి. -గాడ్ ఆఫ్ వార్- అనే టైటిల్ పరిశీలనలో ఉందని ప్రచారం జోరుగా సాగుతోంది. టైటిల్ వింటుంటేనే? హై-యాక్షన్ పవర్-ప్యాక్డ్ డ్రామాతో ఉండబోతుందో స్పష్టమవుతోంది. అయితే ఇది నిజమైన టైటిలా లేక సోషల్ మీడియాలో వినిపిస్తున్న ప్రచారమా? అనేదానిపై స్పష్టత రావాల్సి ఉంది. త్రివిక్రమ్ సెంటిమెంట్ అయిన -అ- అక్షరం వైపు మొగ్గు చూపుతారా? లేక పాన్-ఇండియా మార్కెట్ .. గ్లోబల్ ఆడి యెన్స్‌ను దృష్టిలో పెట్టుకుని -గాడ్ ఆఫ్ వార్- లాంటి ఇంగ్లీష్ లేదా క్యాచీ టైటిల్‌ను ఫైనల్ చేస్తారా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఎన్టీఆర్ మాస్ ఇమేజ్, త్రివిక్రమ్ మాటల తూటాలు రెండూ కలిసే ప్రాజెక్ట్‌పై అంచనాలు తారా స్థాయిలో ఉన్నాయి. టైటిల్ విషయంలో దర్శకుడు ఏ నిర్ణయం తీసుకుంటారనేది? అభిమానుల్లో తీవ్ర ఉత్కంఠను రేకెత్తిస్తోంది.

గతంలో ఇద్దరి కలయికలో వచ్చిన -అరవింద సమేత వీర రాఘవ- చిత్రం -అ- అక్షరంతోనే వచ్చి ఘన విజయం సాధించింది. తాజాగా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడానికి సిద్ధమవుతున్న పాన్-ఇండియా సినిమాకు కూడా అదే సెంటిమెంట్‌ను రిపీట్ చేస్తారనే వాదన బలంగానే వినిపిస్తోంది. కానీ మారుతున్న కాలానికి తగినట్లుగా గ్లోబల్ అప్పీల్ ఉండే టైటిల్స్ అవసరం కాబట్టి సెంటిమెంట్‌ను పక్కనపెట్టి -గాడ్ ఆఫ్ వార్- తరహా మోడ్రన్ టైటిల్‌ను ఎంచుకునే అవకాశాలు కూడా మెండుగానే కనిపిస్తున్నాయి.

-మురగన్- అనే టైటిల్ కూడా వినిపించింది. కానీ అదే టైటిల్ తో తమిళ్ లో ఓ సినిమా తెరకెక్కుతుంది. పైగా ఈ టైటిల్ అంత క్యాచీగానూ లేదు. కాబట్టి -మురగన్- టైటిల్ ఛాన్స్ తీసుకునే అవకాశం లేదని చాలా మంది భావిస్తున్నారు. ఈ కథ పూర్తిగా కార్తికేయ స్వామి నేపథ్యంలో సాగుతుంది. త్రివిక్రమ్ టైటిల్స్ కూడా కథ ఆధారంగానే ఉంటాయి. మరి ఈ పాన్ ఇండియా సినిమాకు ఎలాంటి టైటిల్ నిర్ణయిస్తారో చూడాలి.



సహజమైన ఆకర్షణతో అభిమానులను కట్టిపడేస్తున్న సాన్వీ మేఘన

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com